


చంద్రబాబు అణచివేత చర్యలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



మరికొన్ని గంటల్లో ప్రపంచానికి గుడ్‌న్యూస్.. మార్కో రుబియో వెల్లడి..

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 88 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, సోమవారం 25-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## తిరుమలలో భక్తజన సంద్రం
## శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డు



- వేసవి సెలవుల కారణంగా తిరుమలకు పోటెత్తిన భక్తులు
- నిన్న ఒక్కరోజే రికార్డు స్థాయిలో 94,758 మందికి స్వామివారి దర్శనం
- అభిషేక సేవ సమయంలోనూ భక్తులను దర్శనానికి అనుమతించిన టీటీడీ
- సర్వదర్శనం కోసం భక్తులు 24 గంటలకు పైగా వేచి ఉండాల్సిన పరిస్థితి
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి క్షేత్రం భక్తులతో పోటెత్తుతోంది. వేసవి సెలవులు కావడంతో స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీ - మిగతా 2 లో

## జగన్ రక్తచరిత్ర
## అందరికీ తెలుసు

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 'జీరో'నే: మంత్రి నారాయణ



- వైఎస్ కుటుంబ రక్త చరిత్ర తెలిసే.. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారన్న నారాయణ
- స్వచ్ఛ భారత్ నిధులను కూడా గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపణ
- ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడు కార్యక్రమం జరుగుతుందన్న మంత్రి

వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా మంత్రి పి. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రక్తచరిత్ర ఎవరిదో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ బాగా తెలుసని, జగన్ అండ్ కో ఎన్ని అసత్యాలు మాట్లాడినా - మిగతా 2 లో

# దూకుడు పెంచిన ఏపీ డిప్యూటీ సీఎం

నేడు రాజమండ్రి పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే




ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దూకుడు పెంచారు. మళ్లీ రాజకీయాల్లో ప్రభుత్వ వ్యవహారాల్లో యాక్టివ్ అయ్యారు. గత కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్న ఆయన ఇటీవల దానికి సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్నారు. వైద్యుల సూచనల మేరకు కొద్దిరోజుల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకున్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజల్లోకి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఆదివారం ఆయన రాజమండ్రి పర్యటనకు వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం. అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ అధికారికంగా పాల్గొంటున్న మొదటి పబ్లిక్ పర్యటన ఇదే కావడంతో అటు ప్రభుత్వ వర్గాల్లోనూ ఇటు కూటమి నాయకులు జనసేన శ్రేణుల్లోనూ తీవ్ర ఆసక్తి నెలకొంది.

పవన్ కళ్యాణ్ రాజమండ్రి పర్యటన షెడ్యూల్

ఉపముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారిక వర్గాల ద్వారా అందిన సమాచారం ప్రకారం పవన్ కళ్యాణ్ షెడ్యూల్ ఇలా ఉండనుంది.

ఆదివారం సాయంత్రం: పవన్ కళ్యాణ్ ప్రత్యేక మార్గం ద్వారా ఆదివారం సాయంత్రానికి రాజమండ్రి నగరానికి చేరుకుంటారు.

రాత్రి బస:

రాజమండ్రి చేరుకున్న అనంతరం ఆయన ఆదివారం రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నేతలు జనసేన ముఖ్య నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం ఉంది.

## ' నీట్ పేపర్ లీక్ పై రాహుల్ గాంధీ ఫైర్



- 'లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు
- నీట్-యూజీ పేపర్ లీక్ పై ప్రధాని మోదీ మౌనంపై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్

నీట్ -యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ - మిగతా 2 లో

# కర్ణాటకపై సీఎం విజయ్ చూపు

- బెంగళూరు మున్సిపల్ ఎన్నికల్లో 'టీవీకే' పోటీకి సిద్ధం?
- త్వరలో బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు
- బెంగళూరులో నివసిస్తున్న లక్షలాది మంది తమిళులు
- కర్ణాటకలో జెండా పాతాలనుకుంటున్న విజయ్




తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి అధికార పగ్గాలు చేపట్టిన నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఇప్పుడు పొరుగు రాష్ట్రాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన పార్టీ టీవీకే విస్తరణలో భాగంగా ఆయన కర్ణాటక రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా, త్వరలో జరగబోయే బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ (దీదీపీ) ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా కర్ణాటకలో పార్టీ జెండా పాతాలని విజయ్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐటీ హబ్ బెంగళూరు నగరంలో స్థానిక కన్నడిగులతో పాటు లక్షలాది మంది తమిళ ప్రజలు దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అంతేకాకుండా, నటుడిగా విజయ్‌కు కర్ణాటక వ్యాప్తంగా, ముఖ్యంగా బెంగళూరులో భారీ సంఖ్యలో అభిమాన సంఘాలు, బలమైన ఫాలోయింగ్ ఉంది.

## 'అమెరికా ఫస్ట్' వీసా టూల్

యూఎస్-ఇండియా సంబంధాలే లక్ష్యం



- 'అమెరికా ఫస్ట్' పేరుతో కొత్త వీసా షెడ్యూలింగ్ టూల్‌ను ప్రారంభించిన యూఎస్
- భారత పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటన
- వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారుల వీసాలకు తొలి ప్రాధాన్యం
- వీసా ప్రక్రియలో జాప్యాన్ని నివారించి సంబంధాలు బలోపేతం చేయడమే లక్ష్యం
- అమెరికాలో భారత కంపెనీల పెట్టుబడులు 20 బిలియన్ డాలర్లకు పైమాటే

భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేసే దిశగా - మిగతా 2 లో

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి



- జగన్ తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్
- ఈ విషయాన్ని పవన్ జనసేన నేతలతో చెప్పారని వెల్లడి
- ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీ తొత్తు అంటూ జనసైనికుల మండిపాటు
- పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు.. కేసులు నమోదు

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ - మిగతా 2 లో

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం



- జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం
- రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల
- పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న - మిగతా 2 లో

# సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

ఉచిత విద్యుత్ రద్దు చేసుకుందుకు కుట్ర జరుగుతోందని కామెంట్స్




తెలంగాణలో ఉచిత విద్యుత్తును పూర్తిగా రద్దు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్లకు, ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రీపెయిడ్ మీటర్లు పెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిన్నటి క్యాబినెట్ భేటీలో గ్రామాల్లో, పట్టణాల్లోని ఇళ్లతో పాటు వ్యవసాయ రంగానికి కూడా మూడు నెలల్లో ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మండిపడ్డారు. విద్యుత్ రంగాన్ని అదానీ, అంబానీ లాంటి ప్రైవేట్ సంస్థలకు అప్పగించడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరెంటు కుట్రలకు తెరలేపారని ధ్వజమెత్తారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఎంత ఒత్తిడి తెచ్చినా, 30 వేల కోట్ల రూపాయల రుణాన్ని ఆపినా కేసీఆర్ రైతుల కోసం మీటర్లు పెట్టడానికి అస్సలు ఒప్పుకోలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ వస్తే ఉచిత విద్యుత్తు పోతుందని తాము ఎన్నికల ముందే హెచ్చరించిన విషయాన్ని

## పాక్ లో భారీ పేలుడు 24 మంది మృతి

- ఈద్ కు సైనికుల ఫ్యామిలీలు వెళ్తుండగా విషాదం
- క్వెట్టా సమీపంలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను లక్ష్యంగా చేసుకున్న దుండగులు
- దాడికి బాధ్యత వహించిన బలోచ్ లిబరేషన్ ఆర్మీ
- సైనికులు, వారి కుటుంబాలే ప్రధాన టార్గెట్‌గా వెల్లడి
- ఘటనా స్థలంలో భారీగా భద్రతా బలగాల మోహరింపు



పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రదాడి కలకలం రేపింది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా ప్రాంతంలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై జరిగిన భారీ బాంబు దాడిలో కనీసం 24 మంది ప్రాణాలు కోల్పోగా, - మిగతా 2 లో

## అమెరికాతో శాంతి ఒప్పందం

- శుద్ధి చేసిన యురేనియం అప్పగించేందుకు ఇరాన్ సిద్ధం!
- యూఎస్ కు ఎన్రిచ్డ్ యురేనియం అప్పగింతకు ఇరాన్ అంగీకారం
- త్వరలోనే అధికారికంగా ప్రకటన!



అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలను ముగించే దిశగా కీలక ముందడుగు పడినట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి టెహ్రాన్ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే తమ - మిగతా 2 లో

అఖండ భూమి

సోమవారం 25-05-2026

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

మొదటిపేజీ తరువాయి – కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు... జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆయన వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడమే కాకుండా, ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు చేయడంతో కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు బేషరతుగా ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు చేసిన ఈ ట్వీట్‌పై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి – పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

## తిరుమలలో భక్తజన సంద్రం శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డు

మొదటిపేజీ తరువాయి – సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 94,758 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ మే నెలలో ఒకే రోజు దర్శనానికి వచ్చిన వారి సంఖ్య 90 వేలు దాటడం ఇది నాలుగోసారి కావడం విశేషం. సాధారణంగా శుక్రవారం రోజున స్వామివారికి అభిషేకం, ఇతర ప్రత్యేక పూజా కైంకర్యాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో భక్తుల దర్శనానికి కేటాయించే సమయం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. శుక్రవారం ఉదయం జరిగే అభిషేక సేవ సమయంలో కూడా క్యూ లైన్లను నిలిపివేయకుండా సామాన్య భక్తులను దర్శనానికి అనుమతించింది. ఈ నిర్ణయం వల్ల అదనంగా దాదాపు 5,850 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగలిగారని, మొత్తం 17 గంటలకు పైగా దర్శన సమయం కేటాయించామని టీటీడీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 గంటల సమయం పడుతోంది. కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి, క్యూ లైన్లు వెలుపలికి విస్తరించాయి. దీంతో, భక్తులు క్యూ లైన్లలోకి రావద్దని, రద్దీని నియంత్రించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. తీవ్రమైన ఎండలు ఉన్నప్పటికీ, వాటిని సైతం లెక్కచేయకుండా భక్తులు తిరుమలకు పోటెత్తడం గమనార్హం. భక్తుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు టీటీడీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ టెక్నాలజీని వినియోగిస్తోంది. నడక మార్గాలు, ఘాట్ రోడ్ల ద్వారా బస్సులు, ప్రైవేటు వాహనాల్లో వస్తున్న భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, కంపార్ట్‌మెంట్ల వద్ద రద్దీని నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నారు.ం

## జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు

మొదటిపేజీ తరువాయి – జనం నమ్మే పరిస్థితిలో లేరని మండిపడ్డారు. వైఎస్ కుటుంబం, వైసీపీ రక్తచరిత్ర ప్రజలకు తెలుసు కాబట్టే... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, వచ్చే ఎన్నికల్లో వారికి సున్నా (జీరో) సీట్లు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను ఎందుకు వినియోగించలేదో జగన్ సమాధానం చెప్పాలని నారాయణ డిమాండ్ చేశారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ భారత్ నిధులను కూడా జగన్ సర్కార్ దారి మళ్లించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించి, ఎలాంటి అవినీతి లేకుండా నిజాయతీగా ఉద్యోగాలను కేటాయించిందని స్పష్టం చేశారు. ఇంత మంచి జరుగుతుంటే ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వంపై జగన్ అండ్ కో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'మహానాడు' వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. ఈసారి హైబ్రిడ్ విధానంలో (ప్రత్యక్షంగా, వర్చువల్ గా) మహానాడు ఉంటుందని... గతంలో మాదిరే రాజకీయ తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఈ వేదికపై మాట్లాడే పూర్తి అవకాశం కల్పిస్తామన్నారు. తన పర్యటనలో భాగంగా నెల్లూరు పరమేశ్వరనగర్ వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న మున్సిపల్ కార్పొరేట్ స్కూల్ ప్రాంతాన్ని నారాయణ సందర్శించారు. సామాన్య ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయంగా, స్విమ్మింగ్ పూల్‌తో సహా అన్ని రకాల ఆధునిక వసతులతో ఈ పాఠశాలను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాతల సహకారంతో నగరంలోని పలు మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి మారుస్తున్నామని, అలాగే ఏపీలోని 123 మున్సిపాలిటీల్లో రూ. 1,400 కోట్లతో డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. మంత్రి పర్యటనలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మేయర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకపై సీఎం విజయ్ చూపు

మొదటిపేజీ తరువాయి – ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో టీవీకే సాధించిన చారిత్రాత్మక విజయాన్ని బెంగళూరులోని విజయ్ అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకుని తమ మద్దతును చాటుకున్నారు. ఈ సానుకూలతలను ఓట్లుగా మార్చుకుని, అక్కడి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని టీవీకే అధిష్ఠానం భావిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. కర్ణాటక రాజకీయాల్లోకి టీవీకే ఎంట్రీ ఇస్తుందనే వార్తలు బెంగళూరు రాజకీయ వర్గాల్లో ఇప్పుడే ప్రకంపనలు సృష్టిస్తున్నప్పటికీ... దీనిపై విజయ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. పార్టీని ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించే వ్యూహంలో భాగంగానే ఈ ముందడుగు ఉండబోతోందని, త్వరలోనే బెంగళూరు ఎన్నికల పోటీపై టీవీకే స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## దూకుడు పెంచిన ఏపీ డిప్యూటీ సీఎం

మొదటిపేజీ తరువాయి – **గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన**



రాజమండ్రి పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధానంగా రాబోయే ప్రతిష్ఠాత్మక గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించనున్నారు. సోమవారం ఉదయం ఆయన గోదావరి నదీ పరివాహక ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతారు. నదిలో వివిధ ఘాట్ల నిర్మాణం పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు కల్పించాల్సిన కనీస అవసరాలు సౌకర్యాలపై స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించనున్నారు. పుష్కరాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అంతా పకడ్బందీగా జరిగేలా ఇప్పటి నుంచే కార్యాచరణను సిద్ధం చేయడమే ఈ పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశం. పవన్ కళ్యాణ్ రాకను పురస్కరించుకుని రాజమండ్రి జిల్లా యంత్రాంగం కూటమి నేతలు ఇప్పటికే అక్కడ అన్ని రకాల ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు.

# పాక్ లో భారీ పేలుడు 24 మంది మృతి

మొదటిపేజీ తరువాయి – 80 మందికిపైగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చమన్ ఫాటక్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. మృతుల్లో ఎక్కువ మంది సైనికులు ఉన్నట్లు సమాచారం. అధికారుల వివరాల ప్రకారం, జాఫర్ ఎక్స్‌ప్రెస్ క్వెట్టా కాంటోన్మెంట్ స్టేషన్ నుంచి సిటీ రైల్వే స్టేషన్‌కు వెళ్తున్న సమయంలో పేలుడు సంభవించింది. ఈద్ పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు సైనికులు, వారి కుటుంబ సభ్యులు ఈ రైలులో ప్రయాణిస్తున్నారు. రైలు సిగ్నల్ దాటుతున్న సమయంలో పేలుడు పదార్థాలతో నిండిన ఓ వాహనం రైలు బోగీని ఢీకొట్టడంతో భారీ పేలుడు సంభవించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. పేలుడు తీవ్రత ఎంతగా ఉందంటే, రైలు ఇంజిన్‌తో పాటు మూడు బోగీలు పట్టాలు తప్పాయి. అందులో రెండు బోగీలు పూర్తిగా బోల్తా పడ్డాయి. పేలుడు ధాటికి సమీపంలోని వాహనాలు, భవనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. 10కి పైగా వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయని స్థానిక మీడియా వెల్లడించింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు, పోలీసులు, భద్రతా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల మధ్య చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొంతమంది పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

**నగరంలో హైఅలర్ట్**

ఈ ఘటన తర్వాత క్వెట్టా నగరంలో హైఅలర్ట్ ప్రకటించారు. మరోవైపు పేలుడు ప్రాంతంలో ప్రజలు గుమిగూడవద్దని పాక్ హోంశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా సాయుధ దళాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళ్లాల్సిన జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను రైల్వే స్టేషన్‌లోనే నిలిపివేశారు. ఇదిలా ఉండగా, ఈ దాడికి తామే బాధ్యులమని నిషేధిత బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ప్రకటించింది. క్వెట్టా కాంటోన్మెంట్ నుంచి సైనికులను తరలిస్తున్న రైలును లక్ష్యంగా చేసుకున్నామని బీఎల్ఏ ప్రతినిధి జీయాండ్ బలోచ్ వెల్లడించారు. పాక్ ప్రభుత్వం బలోచ్ ప్రజలను అణచివేస్తోందని, తమ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. తమ మాతృభూమి విముక్తి కోసం పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

**దాడిని ఖండించిన పాక్ రైల్వే మంత్రి**

పాకిస్థాన్ రైల్వే మంత్రి హనీఫ్ అబ్బాసీ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది పిరికి ఉగ్రవాద చర్య అని వ్యాఖ్యానించారు. దేశంలో భయాందోళనలు సృష్టించడమే ఉగ్రవాదుల లక్ష్యమని అన్నారు. ఇలాంటి దాడులతో దేశ ప్రజల ధైర్యసాహసాలను దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. ఉగ్రవాదులను మానవత్వానికి శత్రువులుగా అభివర్ణించిన ఆయన, వారిని కఠినంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. జాఫర్ ఎక్స్‌ప్రెస్ గత కొన్నేళ్లుగా మిలిటెంట్ గ్రూపుల టార్గెట్‌గా మారుతోంది. ముఖ్యంగా బలోచ్ రెబల్స్, తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఈ రైలుపై పలుమార్లు దాడులకు పాల్పడ్డాయి. క్వెట్టా నుంచి పంజాబ్ ప్రాంతాలకు సైనికులను తరలించేందుకు ఈ రైలును తరచూ ఉపయోగిస్తుండటంతో మిలిటెంట్లు దీన్ని లక్ష్యంగా చేసుకుంటున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. 2018లో ఈ రైలుకు సమీపంలో రెండు బాంబులు పేలగా, రిమోట్ కంట్రోల్ సాయంతో దాడి చేసినట్లు అప్పట్లో వెల్లడైంది. 2023లో బోలాన్ జిల్లాలో రైలులో బాంబు పేలి 13 మంది గాయపడ్డారు. అదే ఏడాది మరోసారి జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై పేలుడు దాడి చోటుచేసుకుని ఒకరు మరణించారు. 2024లో క్వెట్టా రైల్వే స్టేషన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 2025లో బోలాన్ జిల్లాలో జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటన కూడా సంచలనం సృష్టించింది. ఆ సమయంలో వందలాది మంది ప్రయాణికులను భద్రతా దళాలు సురక్షితంగా రక్షించాయి.

# ' నీట్ పేపర్ లీక్ పై రాహుల్ గాంధీ ఫైర్

మొదటిపేజీ తరువాయి – అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్ లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్ లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. "లక్షలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చినప్పుడు, 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పుడు కూడా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారు. అంటే ఈ ప్రభుత్వం సమాధానం చెప్పడంపై కాకుండా, తప్పించుకోవడంపైనే దృష్టి పెట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, నీట్ వంటి పేపర్ లీక్ లను అరికట్టడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించం."

**– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

**పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది!**

నీట్ పేపర్ లీక్ కు నిరసనగా ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు హైదరాబాద్ లో పాదయాత్ర నిర్వహించారు. యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ఊరుకునేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ షేర్ చేసిన వీడియోనే రీషేర్ చేసింది. నీట్ పేపర్ లీక్ అనేది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను చీకట్లోకి నెట్టేసిందని పేర్కొంది. "మోదీ ప్రభుత్వంలో పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది. కానీ బాధ్యత వహించాల్సినవారు మాత్రం కూర్చొని వేడుక చూస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో జరుగుతున్న ఈ చలగాటాన్ని మేము ఎంత మాత్రం సహించం. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి."

**– కాంగ్రెస్ పార్టీ ఎక్స్ పోస్ట్**

**విద్యార్థుల కలలపై దాడి!**

నీట్? పేపర్ లీక్ సమస్యపై ఎన్ ఎస్ యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్ -యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్ తో చలగాటమాడడాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్? వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్?కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

**రీ-నీట్**

మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ అయ్యిందని మొదట్లో వార్తలు వచ్చాయి. దీనితో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీఏ) ఆ ఆరోపణలను పరిశీలించి, పేపర్ లీక్ అయినట్లు ధ్రువీకరించి మే 12న పరీక్షను రద్దు చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రధాన్ కూడా గెస్ పేపర్లు బయటకు వెళ్లాయని అంగీకరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. మరోవైపు ధర్మేంద్ర ప్రధాన్? ఎన్ టీఏ జవాబుదారీతనాన్ని సమర్థిస్తూనే, జూన్ 21న రీ-టెస్ట్ పెడతామని ప్రకటించారు. ఎలాంటి తప్పులు, అక్రమాలకు తావులేకుండా 100 శాతం పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. పేపర్ లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి పేపర్ లీక్ లాంటివి జరగకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా) జీరో ట్రస్ట్ (ఎవరినీ నమ్మకూడదనే) విధానంతో ముందుకెళ్తోంది. కాగా, నీట్ పేపర్ లీక్ అయిన నేపథ్యంలో, ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతలను ఎయిమ్స్-దిల్లీకి అప్పగించాలనే డిమాండ్లు కూడా వెల్లువెత్తాయి.

# అమెరికాతో శాంతి ఒప్పందం

మొదటిపేజీ తరువాయి – ఓడరేవుల ముట్టడిని ఎత్తివేయడంతోపాటు విదేశాల్లో స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. శాంతి ఒప్పందానికి సంబంధించిన ముసాయిదా దాదాపు ఖరారైందని త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముగింపు పలికేందుకు, తమ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియంను వదులుకునేందుకు ఎట్టకేలకు ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిందని న్యూయార్క్ టైమ్స్ సంచలన కథనం ప్రచురించింది. బహుళ అణ్వాయుధాల తయారీకి ఉపయోగించే యురేనియం నిల్వలను అప్పగింత అంశమే ఇప్పటి వరకు ఇరుదేశాల చర్చల్లో పెద్ద అడ్డంకిగా నిలిచింది. ఈ నిల్వలను అణుధూళిగా అభివర్ణిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకుండా అడ్డుకోవడమే తమ లక్ష్యమన్నారు. యురేనియాన్ని వదులుకునే విషయమై వెనక్కితగ్గకపోతే మళ్లీ దాడులు తప్పవన్న అగ్రరాజ్యం హెచ్చరికలతో టెహ్రాన్ పట్టువిడుపులకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐతే యురేనియం నిల్వలను ఏం చేయాలనే విషయమై ముున్ముందు మరిన్ని చర్చలు జరగనున్నాయి.

**ఒప్పందానికి ఓకే- కానీ షరతులు వర్తిస్తాయ్ !**

అంతకుముందు అమెరికాతో యుద్ధాన్ని ముగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. శాంతి ఒప్పందంపై చర్చలు సానుకూలంగా సాగుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై ఇరాన్ ఈ మేరకు స్పందించింది. తమపై బలవంతంగా రుద్దిన యుద్ధానికి ముగింపు పలకడమే ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యమని ఇరాన్ విదేశాంగ శాఖ అధికారప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు అమెరికాతో అవగాహనా ఒప్పందాన్ని చేసుకునే పనిలో ఉన్నట్లు వెల్లడించారు. లెబనాన్‌తోసహా అన్ని యుద్ధాలను పూర్తిగా ముగించడంపైనే చర్చలు జరుగుతున్నట్లు చెప్పారు. మొదట ప్రాథమిక ఒప్పందం చేసుకొని ఆ తర్వాత 60 రోజుల్లో తుది ఒప్పందానికి వస్తామని ఇరాన్ వివరించింది. ముఖ్యంగా తమ ఓడరేవుల ముట్టడిని ఎత్తివేయాలని, విదేశాల్లో స్తంభించిజేసిన తమ ఆస్తులను విడుదల చేయాలనే రెండు ప్రధాన డిమాండ్లను అమెరికా ముందుంచినట్లు బఘాయ్ పేర్కొన్నారు. శాంతి చర్చల్లో అణు అంశంపై చర్చలు జరగడం లేదని, రానున్న మూడు, నాలుగు రోజుల్లో ఈ ఒప్పందంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. శాంతి ఒప్పందానికి సంబంధించి చాలా వరకు చర్చలు పూర్తయ్యాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇజ్రాయెల్‌తో సహా ఆప్రాంతంలోని తమ మిత్రదేశాలతో ఫోన్‌లో చర్చలు జరిపినట్లు ట్రంప్ ట్రూత్ సోషల్ ద్వారా వెల్లడించారు. ఒప్పందానికి సంబంధించిన తుది చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తామన్నారు. ఐతే ఆ ప్రకటన ఎప్పుడు వస్తుందనే నిర్దిష్టమైన సమయాన్ని మాత్రం వెల్లడించలేదు.

**ఇరాన్ దగ్గర ఎంత యురేనియం ఉంది**

అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) ప్రకారం, ఇరాన్ వద్ద ప్రస్తుతం దాదాపు 400 కిలోగ్రాముల యురేనియం ఉంది. ఇది 60 శాతం స్వచ్ఛమైన శుద్ధిచేసిన యురేనియం. ఇది ఆయుధాల తయారీకి అవసరమైన స్థాయికి చాలా దగ్గరగా ఉంది. ఈ నిల్వలను మరింత శుద్ధిచేసి, చాలా అణుబాంబుల తయారీకి ఉపయోగపడే పదార్థాన్ని ఇరాన్ తయారు చేసే అవకాశం ఉందని ఇజ్రాయెల్ అధికారులు పదేపదే ఆరోపిస్తున్నారు. అదే ఇరాన్ - అమెరికా శాంతి చర్చల్లో ప్రధాన అడ్డంకిగా మారింది.

**అలా చేయకుంటే మళ్లీ ఎటాక్!**

కాగా, 'యురేనియం నిల్వల అంశాన్ని శాంతి చర్చల తదుపరి దశకు వాయిదా వేయాలని ఇరాన్ ప్రతినిధులు పట్టుబట్టినట్లు తెలుస్తోంది. అయితే ప్రాథమిక ఒప్పందంలోనే టెహ్రాన్ ఈ శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడం గురించి తన నిబద్ధతను చాటుకోవాలని అమెరికా స్పష్టం చేసింది. అలా చేయకుంటే, శాంచి చర్చలు విఫలం కావడమే కాకుండా, తిరిగి సైనిక చర్యలు ప్రారంభమయ్యే ప్రమాదముందని హెచ్చరించింది' అని అమెరికన్ అధికారులు తెలిపినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

**ఎటాక్ చేయడానికి యూఎస్ వ్యూహం!**

మరోవైపు, ఇరాన్ యురేనియం నిల్వలను లక్ష్యంగా చేసుకోవడానికి అమెరికా సైనిక వ్యూహకర్తలు ఇటీవల ప్రణాళికలు వేసినట్లు ఎన్ వైటీ నివేదిక పేర్కొంది. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వల్లో ఎక్కువ భాగం ఇస్ఫహాన్ అణుకేంద్రంలో భూగర్భంలో భద్రపరిచినట్లు భావిస్తున్నారు. అందుకే ఆ సైట్ పై గతేడాది అమెరికా టోమహాక్ క్షిపణులతో దాడి చేసింది. భూగర్భంలో దాచిన నిల్వలను ధ్వంసం చేయడానికి బంకర్-బస్టింగ్? బాంబులను ప్రయోగించిందనే వార్తలు వచ్చాయి. ఒకానొక దశలో సదరు యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడానికి ట్రంప్ ఇజ్రాయెల్ - అమెరికా కలిసి ఉమ్మడి కమాండో ఆపరేషన్ చేపట్టాలనే యోచన కూడా చేశారని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. అయితే ఇందులో ప్రమాదం చాలా ఎక్కువగా ఉండడంతో ఆ ఆపరేషన్ కు అనుమతి లభించలేదని వెల్లడించింది.

## 'అమెరికా ఫస్ట్' వీసా టూల్



మొదటిపేజీ తరువాయి – యూఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. 'అమెరికా ఫస్ట్' పేరుతో సరికొత్త వీసా షెడ్యూలింగ్ టూల్‌ను ప్రవేశపెడుతున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించారు. భారత్‌లో నాలుగు రోజుల పర్యటనలో ఉన్న ఆయన, ఢిల్లీలో యూఎస్ ఎంబసీ సపోర్ట్ అనెక్స్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసే వ్యాపార నిపుణులకు వీసా ప్రక్రియలో ప్రాధాన్యత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. "కొన్నిసార్లు వీసా ప్రక్రియలో జాప్యం లేదా అనిశ్చితి వ్యాపార పర్యటనలు, పెట్టుబడుల సమావేశాలు, భాగస్వామ్య ఒప్పందాల వంటి కీలకమైన కార్యకలాపాలకు ఆటంకంగా మారుతోంది. ఈ ఇబ్బందిని తొలగించేందుకే ఈ స్మార్ట్ షెడ్యూలింగ్ వ్యవస్థను తీసుకొస్తున్నాం" అని రూబియో వివరించారు. అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసే దరఖాస్తుదారులకు వీసా షెడ్యూలింగ్‌లో త్వరగా అవకాశం కల్పించడమే ఈ టూల్ ప్రాథమిక సూత్రమని తెలిపారు. ముఖ్యంగా ఒప్పందాలు కుదుర్చుకోవడానికి, కార్యకలాపాలను విస్తరించడానికి, అమెరికా మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే భారత కంపెనీల ప్రతినిధులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. భారత్-అమెరికా సంబంధాలు వార్తా శీర్షికల్లో కనిపించని రీతిలో ఎన్నో విధాలుగా బలపడుతున్నాయని రూబియో అన్నారు. "భారత కంపెనీల నుంచి అమెరికాలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి" అని ఆయన గుర్తుచేశారు. ఇరు దేశాల వాణిజ్య సంబంధాలు గణనీయంగా విస్తరించాయని, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సైనిక విన్యాసాల ద్వారా భద్రతా భాగస్వామ్యం కూడా బలపడిందని తెలిపారు. క్రమబద్ధమైన, సురక్షితమైన కాన్సులర్ వ్యవస్థ ఈ ముఖ్యమైన బంధాన్ని మరింత దృఢంగా మారుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కొత్త సదుపాయం, వ్యవస్థ కేవలం వీసా దరఖాస్తుదారుల కోసమే కాదని రూబియో స్పష్టం చేశారు. అమెరికా జాతీయ ప్రయోజనాల కోసం ప్రతిరోజూ ముందు వరుసలో నిలబడి పనిచేస్తున్న కాన్సులర్ అధికారులు, సహాయక సిబ్బంది, ఇతర ఉద్యోగుల పనితీరును మెరుగుపరచడానికి కూడా ఇది దోహదపడుతుందన్నారు. "ఈ సదుపాయం మా పనిని మరింత కచ్చితంగా, వేగంగా, సమర్థవంతంగా చేయడానికి వీలు కల్పిస్తుంది. తద్వారా అమెరికన్ల డబ్బు ఆదా అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్..

**ఈ సందర్భంగా కేటీఆర్ ప్రజలకు వివరించారు.**

**పాలనా వైఫల్యాలు - ప్రజా వ్యతిరేకత**

మొదటిపేజీ తరువాయి – కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఐదు సంవత్సరాల పాలనా కాలంలో సగం పూర్తయినా రాష్ట్రానికి ఒక్క మంచి పని కూడా చేయలేదని కేటీఆర్ విమర్శించారు. అడుగడుగునా అరాచకాలు, అవినీతికి పాల్పడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యాలపై ప్రజలు సరైన సమయంలో బలమైన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో డిజిటల్ రూపంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ, ప్రతి నియోజకవర్గం నుంచి వెయ్యి మంది కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. రాబోయే హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజాసమస్యలపై పోరాడే వారికే టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు.

**హైడ్రా కూల్చివేతలు - ఫ్యూచర్ సిటీ నాటకాలు**

గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన లక్ష ఇళ్లను పక్కనబెట్టి, రేవంత్ రెడ్డి 'హైడ్రా' పేరుతో వేలాది పేదల ఇళ్లను అడ్డగోలుగా కూలగొట్టారని మండిపడ్డారు. కనీసం నగరంలోని మోరీలు క్లీన్ చేసి, చెత్త ఎత్తే శక్తి లేని మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి.. 'ఫ్యూచర్ సిటీ' పేరుతో గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భవిష్యత్తు లేని ముఖ్యమంత్రి నిర్మించే ఫ్యూచర్ సిటీ మాటలను ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**మూసీ ప్రక్షాళన పేరిట లక్షల కోట్ల దోపిడీ**

మూసీ నది ప్రక్షాళన పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకోవడానికి రేవంత్ రెడ్డి పెద్ద ప్రణాళిక వేసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎలాంటి విధ్వంసం, ఇళ్ల తొలగింపు లేకుండా మూసీపై ఎస్టీపీల (ూూ) నిర్మాణం, బ్రిడ్జిల పనులను దాదాపుగా పూర్తి చేశామని గుర్తుచేశారు. ఇప్పుడు కేవలం కాంట్రాక్ట్ కమిషన్ల కోసమే లక్షన్నర కోట్లతో రేవంత్ రెడ్డి కొత్త నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. వేలాది మంది పేదల ఇళ్లను కూలగొట్టి, వారిని రోడ్డున పడేస్తూ మూసీ ప్రక్షాళన చేయడం దుర్మార్గమని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

## జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు




**ఏలేశ్వరం,మే 24 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజల మధ్య పుట్టినరోజు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.తమ అభిమాన నేత ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్,రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూకతాటి ఈశ్వరుడు,మండల తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట శ్రీధర్,లింగంపర్తి నీటి సంఘం ఉపాధ్యక్షులు పెంటకోట కృష్ణ,నాయకులు పెంటకోట సత్తిబాబు,దేవి శ్రీను,తులసి సూరిబాబు,గాడు రాఘవ,తోటాడ రాంబాబు,జ్యోతుల సుభాని, పలువురు నాయకులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతు లు జయప్రదం చేయండి. ఏ ఐ వై ఎఫ్



**పత్తికొండ మే 24 (అఖండ భూమి న్యూస్):** జూన్1నుండి 5 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతు లు పల్నాడు జిల్లా కోటప్పకొండలో నిర్వ హిస్తున్నటువంటి రాజకీయ శిక్షణ తరగ తులకు తరలిరావాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్ అన్నారు ఆది వారం చదువులరామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐవైఎ ఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్ మా ట్లాడుతూ దేశంలో నిరుద్యోగం పెరిగిపో తుంది స్వయానా సుప్రీంకోర్టు జడ్జి నిరు ద్యోగులను కాక్రోస్తో పోల్చడం నిరుద్యో గులకు ఉద్యోగాల అవకాశాలు కల్పిం చక పోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత దృష్టిని మళ్లించడానికి మతా లు,కులాల పేరుతో దేశంలో యువకుల ను పక్కదారి పట్టిస్తున్నారు వారిని సరై న దారిలో నిర్వహించడానికి ఎంతో ఉప యోగపడతాయని ఎంతో ప్రాధాన్యత తో కూడుకున్నవి యువతి యువకులు పాల్గొని విజయవంతం చేయవలసింది గా అయన పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల ఏఐవైఎఫ్ ,కార్యదర్శి సిద్దు.అధ్యక్షులు పరమేశు ఏఐవైఎఫ్ నాయకులు ఉపేం ద్రఆచారి,రవి,రషీద్ తదితరులు పాల్గొ న్నారు.

## ఏలేశ్వరం టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదిన వేడుకలు

బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు

"హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే మేడం" అంటూ మార్మోగిన నినాదాలు





ఏలేశ్వరం, మే 24 (అఖండ భూమి న్యూస్):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ఏలేశ్వరం టీడీపీ పట్టణ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ పార్టీ అధ్యక్షులు మూది నారాయణ స్వామి,యువ నాయకులు బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సత్యప్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు."హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే మేడం" అంటూ కార్యకర్తలు నినాదాలు చేస్తూ కార్యాలయ పరిసరాలను సందడిగా మార్చారు.నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఏలేశ్వరం పట్టణ ప్రజల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గట్టెం పెదకాపు, మామిడి లలిత,రుచి రమేష్,ఎండగుడి నాగబాబు,పెంద్ర శ్రీను,కోనాల వెంకటరమణ,వాగు రాజేష్,కోట్ల రాయుడు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## మంతెన వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు



**ప్రత్తిపాడు, మే 24 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,అభిమానులు,పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సత్యప్రభకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకురాలిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాను కొనియాడారు.ఈ సందర్భంగా మంతెన వెంకట రమణ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం,మహిళల అభ్యున్నతి, గ్రామాభివృద్ధి కోసం ఆమె చేస్తున్న సేవలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.అలాగే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామిశెట్టి బుజ్జి,పొన్నగంటి వీర్రాజు,అనపర్తి దుర్గారావు,అజ్జరపు రాంబాబు, యాతం నరేంద్ర,శీరం శ్రీను,వెన్నా దొరబాబు,దండు రాంబాబు,పోతురాజు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై నేరాల నియంత్రణకు అవగాహన ర్యాలీ

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి" శ్రీనివాసరావు

"ముంప ఎస్సై" ఎస్ శ్రీనివాసరావు"





**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 24 (అఖండ భూమి న్యూస్):** మహిళలపై నేరాలు, సైబర్, గంజాయి చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు ముంప ఎస్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలో వివిధ మారుమూల ప్రాంతాల నుండి తరలివచ్చిన యువకులతో కొయ్యూరు సంత నుండి దొడ్డవరం జంక్షన్ వరకు భారీ ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలపై నేరాలు సైబర్ నేరాలు రోడ్డు భద్రతా నియమాలు అలాగే గంజాయి చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఫైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి ఓటీపీలు బ్యాంకు వివరాలు ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు మహిళలపై జరిగే నేరాల నియంత్రణకు అరికట్టేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు ముఖ్యంగా ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా వెనువెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ట్రాఫిక్కు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు గిరిజన పట్టిపీడిస్తున్న మహమ్మారి గంజాయి వినియోగం అక్రమ రవాణా చట్ట విరుద్ధమని ఇలాంటి కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలని హెచ్చరించారు. అలాంటి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఇలాంటి కేసుల్లో యువత చిక్కుకొని జైలలో మగ్గుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వారపు సంతకు తరలివచ్చిన గిరిజనులతో పాటు పోలీసులు పాల్గొన్నారు

# అదానీ గ్రూప్స్ చైర్మన్ గౌతమ్ అదానీ జన్మదినం పురస్కరించుకుని స్నేహ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో మెగా రక్తదాన శిబిరం ఘన విజయం





**కాకినాడ జిల్లా, జగ్గంపేట, మే 24 (అఖండ భూమి న్యూస్):** అదానీ గ్రూప్స్ చైర్మన్ గౌతమ్ అదానీ జన్మదిన వేడుకలనుపురస్కరించుకునిఅదానీ ఫౌండేషన్, స్నేహ ఎంటర్‌ప్రైజెస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ నగర్ లో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. శ్రీ స్నేహ ఎంటర్‌ప్రైజెస్ కార్యాలయ ప్రాంగణం, అంబేద్కర్ నగర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో జరిగిన ఈ శిబిరాన్ని జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ, "గౌతమ్ అదానీ జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయం. రక్తదానం అత్యంత విలువైన సేవ. ఆసుపత్రులలో నెలకొన్న రక్త కొరతను తీర్చడానికి ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. అదానీ ఫౌండేషన్ వారిని, సురేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ అభినందించారు. స్నేహ ఎంటర్‌ప్రైజెస్ అధినేత పాలకుర్తి సురేష్ మాట్లాడుతూ, "గౌతమ్ అదానీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని అదానీ ఫౌండేషన్‌తో కలిసి ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం మాకు గర్వకారణం. ఒక వ్యక్తి చేసే రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. సామాజిక బాధ్యతతో భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని తెలిపారు. రక్తదాతలకు రెడ్ క్రాస్ సర్టిఫికెట్, 50 వేల రూపాయల ఇన్సూరెన్స్, ఆదాని ఫౌండేషన్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది అని తెలియజేశారు. అదానీ సిమెంట్ స్టేట్ హెడ్ నారాయణ శెట్టి శ్రీనివాస్, స్టేట్ టెక్నికల్ హెడ్ ఏడుకొండలు మాట్లాడుతూ, "గౌతమ్ అదానీ గారి జన్మదినం సందర్భంగా స్నేహ ఎంటర్‌ప్రైజెస్ చేపట్టిన ఈ మంచి కార్యక్రమంలో మేము భాగస్వాములం కావడం సంతోషంగా ఉంది. శ్రీ పాలకుర్తి సురేష్ సేవా దృక్పథం అభినందనీయం" అని అన్నారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు, స్థానికులు, స్నేహ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య బృందం రక్తాన్ని సేకరించింది. కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

## వనపర్తి బద్రి,కొమ్ముల కన్నబాబు ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు




**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మే 24):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి బద్రి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి బద్రి,రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకు నాయకులు,కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వనపర్తి బద్రి, కొమ్ముల కన్నబాబు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రజల మనసులు గెలుచుకున్న నాయకురాలని కొనియాడారు.సంక్షేమం,అభివృద్ధి,ప్రజాసేవల పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందన్నారు.సుదీర్ఘ కాలం పాటు ఎమ్మెల్యేగా కొనసాగుతూ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని,ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మదినే దొరబాబు, మాజీ సర్పంచ్ మూరా వర ప్రసాద్,మాజీ ఎంపీటీసీలు చిలకమర్తి వీరభద్రం,గొడే దొరబాబు,జిల్లా టిడిపి వాణిజ్య విభాగ సభ్యులు పోలిశెట్టి శ్రీనివాస్,నాయకులు సంగన ప్రభోజీ,కారే రామకృష్ణ,రావూరి తాతాజీ,మదినే స్వామి,ఎడ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు



**ఏలేశ్వరం, మే 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలను ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద గ్రామ ప్రజలు,మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి ఆమె నిరంతరం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు.తమ అభిమాన నాయకురాలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంకర సత్యనారాయణ,గ్రామ పెద్దలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి:, " కూడ రాధాకృష్ణ"



**మే 24 (అఖండ భూమి న్యూస్):** అల్లూరు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ :అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 1) అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ దింసరాయి 2) చిట్టెంపాడు పాడేరు 3) డౌనూరు పాడేరు 4) పి అగ్రవారం ఆస్పత్రి జి.కె.వీధి-1. 5)సరమండ శరభన్నపాల ఆసుపత్రి కంటవారం. కొయ్యూరు. 6)వందనపల్లి బంగారుమెట్ట పంచాయితీ కిలగడ ఆస్పత్రి ముంచంగిపుట్ మండలం. 7) జోడిగుమ్మ పాత లబ్బరు

8) కోసం పుట్ పాత లబ్బరు

9)బురుగుపాలెం మాంప కొయ్యూరు మండలం

10) సీలేరు జీకే వీధి మండలం

11) హోల్ బిడ్డా శోభకోట హుకుంపేట మండలం.12) డి కొత్తూరు, దేవాపురం పాడేరు మండలం.

పైన పేర్కొన్న గ్రామాల పరిధిలో ఆశా కార్యకర్తల పోస్టులు వివిధ కారణాలతో రెండవ సారి తేదీ 07 /02/2026. నోటిఫికేషన్ విడుదల చేశారు. సుమారు 4 నెలలు కావస్తున్న ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయకపోవడంతో ఆ ఆశా పరిధి గర్భిణీ స్త్రీలు, ఇతర అనారోగ్య బారిన పడుతున్న గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, నోటిఫికేషన్ ఇచ్చిన నెల రోజుల, వ్యవధిలో పోస్టులు భర్తీ చేయవలసి ఉన్నప్పటికీ, నేటి వరకు భర్తీ చేయకపోవడం ఆ ప్రాంత ప్రజల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే పెండింగ్ లో ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## శెట్టిబత్తుల వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు

-- ముఖ్య అతిథులుగా కొమ్ముల కన్నబాబు,యాళ్ల జగదీష్

--200 మందికి పైగా పేద మహిళలకు చీరల పంపిణీ

-- బాటసారులకు,ప్రయాణికులకు చెరుకు రసం పంపిణీ



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మే 24 ):** ప్రతిపాడు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ప్రతిపాడు గ్రామంలోని అంబేద్కర్ కళామందిర్ సెంటర్లో సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్ ఆదేశాలతో మాజీ ఎంపీటీసీ సభ్యులు శెట్టిబత్తుల వీరబాబు,యువ నాయకుడు శెట్టిబత్తుల నాని బాబుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సత్యప్రభకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం 200 మందికి పైగా మహిళలకు చీరల పంపిణీతో పాటు ప్రజలకు చెరుకు రసం పంపిణీ చేశారు.నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న సేవలను కొనియాడుతూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు,మాజీ సర్పంచ్ యాళ్ళ విశ్వేశ్వరరావు,ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని, కూటమి నాయకులు అంబటి బుజ్జి,గోపిశెట్టి శ్రీను,యర్రాబత్తుల గోవింద్ నాయుడు,మూరా చంటిబాబు,పోలిశెట్టి శ్రీనివాస్, రావూరి తాతాజీ,మదినే దొరబాబు,జెడ్డా రాజేంద్ర,మూరా రాణా,కడుగుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో భక్తులరద్దీ పై నేరుగా సౌకర్యాలు భక్తును అడిగి తెలుసుకుంటున్న ఈవో యం శ్రీనివాసులు





**శ్రీశైలం మే 24 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలో వేసవి సెలవులు మరియు ప్రభుత్వ సెలవు దినము కావడంతో ఈ రోజు (24.05.2026) అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేసినట్లుగా కార్యనిర్వహణాధికారియం .శ్రీనివాసరావు తెలియజేశారు. ముఖ్యంగా భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రతి రోజు ఉదయం 6.00 గం. లకు క్యూ కాంప్లెక్స్‌లోని భక్తులకు వేడి పాలు అందజేయటం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఈరోజు క్యూ కాంప్లెక్సులో అల్పాహారంగా కట్టుపొంగలి, పులిహోర, పెరుగన్నం అందజేయడం జరిగిందన్నారు. అలాగే వేడిపాలు అందజేసిన తరువాత నిరంతరం మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లు భక్తులకు అందజేయబడ్డాయన్నారు. అదేవిధంగా ఎండ తీవ్రత కారణంగా క్షేత్రంలో పలుచోట్ల చలివేంద్రాలను కూడా ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఈ చలివేంద్రాలలో చల్లని మంచినీటితోపాటు మజ్జిగ కూడా భక్తులకు అందజేయడం జరుగుతోందన్నారు. కాగా వేకువజామున 3.00 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.30ల వరకు దర్శనాలు కొనసాగించబడ్డాయన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుండి దర్శనాలు కొనసాగుతాయన్నారు. కాగా ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఈ ఉదయం కార్యనిర్వహణాధికారివారు ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులతో నేరుగా మాట్లాడి ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## మిరియాల శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు



**ప్రత్తిపాడు, మే 24 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు టిడిపి సీనియర్ నాయకులు,మండల మాజీ ప్రతిపక్ష నేత మిరియాల శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం "హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే మేడం" అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు జరిపారు.నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

### వడదెబ్బకు మృతి చెందినట్లు అనుమానం

### కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 24 (అఖండ భూమి న్యూస్):** మండలంలో డౌనురు చెక్పోస్ట్ సమీపంలో గల ఎర్రమ్మ కొండమ్మ ఆలయ సమీపంలో గుర్తుతెలియని సుమారు 60 సంవత్సరాలు మృతదేహం గుర్తించినట్లు కొయ్యూరు సిఐ బి. శ్రీనివాసరావు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి కాస్తున్న ఎండలో ప్రభావంతో మృతి చెందినట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి బ్లూ కలర్ ఫుల్ హ్యాండ్ షర్ట్ లైట్ గ్రీన్ తెలుపు మరియు నలుపు రంగు ల లుంగీ. నల్ల రంగు కంబలి ధరించి ఉన్నారని తెలిపారు ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే వెంటనే కొయ్యూరు పోలీసులను 9440 90 42 41, 9440 90 4218 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## అడపా జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగాఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు




**ప్రత్తిపాడు మే 24 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ప్రత్తిపాడులో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్,జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్,రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు తదితరులు పాల్గొన్నారు.స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అడపా అనూషతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా పెద్ద మార్కెట్ సెంటర్లోబాటసారులకు మజ్జిగ,చల్లని త్రాగునీరు పంపిణీ చేశారు.ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ ఆధ్వర్యంలో అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీ ద్వారా చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు.పేదలకు చికెన్ బిర్యానీ, మహిళలకు చీరలు,ఐదు కేజీల రైస్ బ్యాగ్స్ అందజేశారు.ఈ సందర్భంగా మండపాక సుబ్బు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్యప్రభ కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండపాక శ్రీనివాస్,మండపాక సాయిరాం,కాలాడి వెంకటేష్,పేర్ల సత్తిబాబు,నవీన్,సంతోష్, శ్రీధర్, కర్రి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య రక్షా కవచం.. ముఖ్యమంత్రి సహాయ నిధి : ప్రత్తిపాటి

### 33 మంది లబ్ధిదారులకు రూ.21.10 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించిన ప్రత్తిపాటి.




**చిలకలూరిపేట మే 24 (అఖండ భూమి న్యూస్):** పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే రక్షణ కవచంగా ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నింతరం పనిచేస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో యడ్లపాడు, నాదెండ్ల, రూరల్ మండలాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు రూ. 21.10 లక్షల సీఎం.ఆర్.ఎఫ్ నగదు చెక్కుల్ని స్వయంగా అందచేశారు. అనంతరం వారినుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సంజీవని ప్రాజెక్టుతో, భవిష్యత్ లో ప్రజలెవరూ ఎలాంటి అనారోగ్య సమస్యలతో బాధపడే పరిస్థితులే ఉండవన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ వైద్యసేవలు.. ప్రతి వ్యక్తికి మేలైన ఆరోగ్యం అందించేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో సాధారణ వైద్యుల స్థానంలో ఏఐ డాక్టర్లను చూస్తామని, మనకు వచ్చే రోగాలు, వ్యాధులను ముందే పసిగట్టి, మన శరీర తత్వానికి అనుగుణంగా వైద్యం చేసే విధానం అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, ప్రధాన టీడీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బెంతుకుర్తి అబ్బాయి మృతి వైసీపీకి తీరని లోటు-ముదునూరి

### అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన మురళీకృష్ణం రాజు




**ప్రత్తిపాడు, మే 24 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల భర్త,వైసీపీ సీనియర్ నాయకులు బెంతుకుర్తి అబ్బాయి అకాల మరణం చెందడం వైసీపీ పార్టీకి తీరని లోటని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పేర్కొన్నారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళీ కృష్ణంరాజు అబ్బాయి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అంతిమయాత్రలో స్వయంగా పాల్గొని పాడె మోసి తన అనుబంధాన్ని,మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ ఘటన అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్బాయి పార్టీకి ఎంతోకాలంగా అంకితభావంతో సేవలందించిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే ఆ కుటుంబానికి పార్టీ తరపున,వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,కోన బాబ్జి,తూపాటి బాబ్జి,నాగులపల్లి ఏసు,రాపా అప్పన్న తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 28న జరగబోయే బక్రీద్ పండుగను హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ జరుపుకోవాలని టూ టౌన్ సిఐ గంటా సుబ్బారావు తెలిపారు






**శ్రీశైలం మే 24 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట టూ టౌన్ నంద్యాల జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు డిఎస్పీ పర్యవేక్షణలో ర 28 నా జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా సుండిపెంటలో ఉన్న పీస్ కమిటీ సభ్యులందరికి సున్నిపెంట టూ టౌన్ పిఎస్ లో సమావేశం నిర్వహించడమైనది ఈ విషయాన్ని అందరూ గమనించి మనందరం కూడా మతసామరస్యంగా అన్ని పండుగలు జరుపుకోవాలని, ఇతర మతాలను కించపరిచే విధంగా మాట్లాడటం గాని, వాట్సాప్ గ్రూపులో పెట్టడం గాని చేయరాదని కరాకండిగా మత ప్రబోధకులకు తెలియచెప్పడమైనది. మనందరం కూడా హిందూ ముస్లిం సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని, ప్రజాశాంతికి మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా 28న జరగబోయే బక్రీద్ పండుగను మతసామరస్యానికి ప్రతీక గా జరుపుకోవాలని ప్లీస్ కమిటీ సభ్యులందరికీ తెలియజేయడమైనది. అని సున్నిపెంట టూ టౌన్ సిఐ సుబ్బారావు తెలిపారు

## గాలెయ్య సేవలు మరువలేనివి



**యర్రగొండపాలెం మే 24 (అఖండ భూమి న్యూస్):** నక్కా గాలెయ్య సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అన్నారు. ఆదివారం యర్రగొండపాలెం మండలంలోని గంగాపాలెం గ్రామంలో నక్కా గాలెయ్య 7వ వర్ధంతి సందర్భంగా స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గురుమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్కా గాలెయ్య కమ్యూనిస్టు పార్టీ లో ఉండి పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. అయ్యగానిపల్లిలో పేదలకు భూములు పంచాలని నిరంతరం పోరాటం చేశారని అన్నారు. గంగాపాలెం గ్రామంలో భవిష్యత్తులో సీపీఐ పార్టీ బలోపేతానికి కుటుంబ సభ్యులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, పెరయ్య, జేమ్స్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాచవరం నుండి ఆకు రాజు పల్లి ప్రసన్నాంజనేయం స్వామి దేవస్థానం వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టండి. భక్తుల విన్నపం



**మాచవరం మే 24 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని మాచవరం నుండి ఆకు రాజు పల్లి వెళ్లే రహదారిలో తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. ఆకు రాజు పల్లి ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం ఎంతో ప్రసిద్ధి చెందిన దేవస్థానం అని వందల సంవత్సరాల నాటి ఈ దేవస్థానం స్వామివారి మహిమలు ఎంత ఉన్నాయన్నారు సుమారు రెండు కిలోమీటర్ల పైగా ఇక్కడ మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు అయితే వర్షాకాలంలో ప్రస్తుతం వేసవికాలంలో ద్విచక్ర వాహనదారులు పొలానికి వెళ్లే రైతులు ఈ రహదారి కొండ వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు వాహనాలు ఎదురైనప్పుడు భారీగా దుమ్ము లేవడం అలాగే కంకర రాళ్లు రోడ్డుపై ఉండటంతో ద్విచక్ర వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు అయితే ఈ ప్రాంతంలోని భక్తులందరూ ఈ ఆకు రాజు పల్లి ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం వరకు తారు రోడ్డు నిర్మాణం చేపడితే ఎంతో బాగుంటుందని కోరుకుంటున్నారు. ఇదే రహదారి గుండా నిత్యం వందల ఎకరాలకు రైతులు తమ పంట పొలాలకు ఎరువులు అలాగే పంటలు పండించాక ధాన్యం బండ్లను కూడా ఇదే రహదారులు కూడా ఇంటికి చేరవేస్తుంటారు అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ తార్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని భక్తులు కోరుతున్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారికి రూ.20 వేల ఆర్థిక సహాయం







**తుగ్గలి మే 24 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ నియోజకవర్గంలోని పెరవలి గ్రామానికి చెందిన చిన్నారి శ్రీలీల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న జనసేన యువ నాయకుడు చెక్క రాజు, టీడీపీ నాయకుడు ఎడవెల్లి వేనన్న ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఇద్దరూ చెరో రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తాగునీటి కుళాయిలు మరమ్మతు చెయ్యాలి



**జి.మాడుగుల, మే 24 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని పెదలోచాలి పంచాయతీ మారుమూల గ్రామం మెట్టపాడు గ్రామంలో తాగునీటి కుళాయిలు ధ్వంసం అయ్యాయి. నిర్మించిన కొద్ది రోజులకే విరిగిపోయాయి. నీటిని సేకరించుకోవడం ఇబ్బందికరంగా మారింది. కుళాయిలు విరిగిపోవడంతో నీరు వృథాగా పోతోంది. మరమ్మతులు చేయాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

## మాచవరం పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం

### ఒక్కసారిగా కూల్ కూల్ గా మారిన వాతావరణం



**మాచవరం మే 24 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మరియు పరిసర ప్రాంతాల్లోని పిడుగురాళ్ల దాచేపల్లి గురజాల పట్నంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ముందుగా ఈదురుగాలులతో మొదలైన వర్షం ఒకసారిగా వడగండ్ల వానకా మారింది గంట పాటు ఆగకుండా వర్షం కొరియడంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. ఎప్పటి వరకు రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో పిడుగురాళ్ల పట్టణంలో 48 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైన నేపథ్యంలో ఒకసారిగా భారీ వర్షం కురడంతో ప్రజలందరూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు అయితే ఈ వర్షం కొనడం వల్ల తిరిగి సోమవారం ఎంత ఎండ కాస్తుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అయితే పల్నాడు ప్రాంతంలో కూడా ఈ ఎండ తీవ్రత పిడుగురాళ్లని ఎక్కువ వర్షం పడింది కూడా పిడుగురాళ్లలోనే ఎక్కువగా కనిపించింది.

## గొంతిన సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు



**ప్రత్తిపాడు, మే 24 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు మాజీ సొసైటీ అధ్యక్షులు గొంతిన సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గొంతిన సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ,నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ,అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్న ఆమె నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోందని ప్రశంసించారు.సేవాభావంతో కూడిన పాలనతో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గంటా నాగేశ్వరావు, గంటా చంటిబాబు,లింగంపల్లి వెంకటేశ్వరరావు,దార్లంక వీర్రాజు,గీశాల రాజుబాబు,పందుగుల రాము, అల్లం వెంకటేశ్వర్లు,చనుబోయిన కృష్ణ,కింతాడ యతిమాని,తొర్ల విజయేంద్ర,గంపా సత్తిబాబు,పంది సూరిబాబు,వనుము నూకరాజు,చీకట్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి
సోమవారం 25-05-2026

## వెన్నా శివ ఆధ్వర్యంలో వైభవంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదిన వేడుకలు





**ప్రత్తిపాడు మే 24 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలం కత్తిపూడిలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ) ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ఘనంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని "హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే మేడం" అంటూ నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా వెన్నా ఈశ్వరుడు (శివ) మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకత్వ గుణాలు ఆమె ప్రత్యేకత అని కొనియాడారు. ఆమె తన భర్త దివంగత నేత రాజన్న ఆశయాలను కొనసాగిస్తూ, వాటిని నెరవేర్చే దిశగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసిలు సాదనాల లక్ష్మీబాబు, కంచిబోయిన శ్రీను, నాయకులు కేలంగి జన, గాబు శివ, కొయ్యా రమణ, నీటి సంఘం ప్రెసిడెంట్ దేశీలింక వెంకటరమణ, నక్కా శ్రీను, అమజాల రామకృష్ణ, బైపిన విజయ్, లారీ యూనియన్ ప్రెసిడెంట్ గౌతు కన్నారావు, గజ్జి సత్యనారాయణ, నాయుడు బుజ్జి, నాయుడు ఈశ్వరావు, నాయుడు సూరిబాబు, అలపు సత్తిబాబు, ఎద్దు లోవరాజు, మచ్చా రాజు, పెనుపోతుల అబ్బులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## జొన్నగిరిలో వరద కష్టాలు ప్రజల ప్రాణాలతో అధికారుల చెలగాటం!



**తుగ్గలి 24 (అఖండ భూమి న్యూస్:** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి బీసీ కాలనీలో కురిసిన వర్షంతో రోడ్లు పూర్తిగా చెరువులను తలపిస్తున్నాయి. కాలనీలో మురుగు నీరు నిలిచిపోవడంతో ప్రజలు అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొంది. చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు మండిపడుతున్నారు. కాలువలు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రతి వర్షానికి ఇదే దుస్థితి పునరావృతమవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటిలోనే ప్రజలు నడవాల్సిన దుస్థితి ఏర్పడగా, కొందరు యువకులు నిరసనగా చేపలు పట్టినట్లు వినూత్నంగా ఆందోళన చేపట్టారు. "ఇది రోడ్డా.. చెరువా?" అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. వర్షం పడితే చాలు ఇళ్లలోకి నీరు చేరి కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయని మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారు. దోమలు, దుర్వాసనతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## కొండనిండుగా వేలాది భక్తజనం దేవస్థానం లోభక్తుల ఇరుకట్లమయయం!





**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె మే 24 (అఖండ భూమి న్యూస్):** భక్తుల ఇక్కట్లు పట్టించుకోని దేవస్థానం అధికారగణం!అధిక జ్యేష్ఠ మాసం మొదటి శనివారం శ్రీ ఘన మద్దిలేటి స్వామి క్షేత్రం కొండంత భక్తజనంతో కిక్కిరిసిపోయింది. శ్రీ గణ మద్దిలేటి స్వామికి మొక్కుబడిలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమందిగా భక్తులు శ్రీ స్వామి సన్నిధికి తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించి స్వామి కృపకు పాత్రులు అయ్యారు. ఉమ్మడి కర్నూలు - నంద్యాల జిల్లాలల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తమ సొంత బాడుగ , వాహనాలు, టూ వీలర్లపై వేలాది వాహనాల్లో తరలిరావడంతో కొండపై తగిన పార్కింగ్ సౌకర్యం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వాహనాల రాకపోకల నియంత్రణ లేక పలుమార్లు ట్రాఫిక్ నిలిచిపోయి భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మొక్కుబడులు సమర్పణ కోసం పెద్దయెత్తున వచ్చిన వేలాది మంది భక్తులు దేవస్థానం బాడుగ సత్రాలు లభించకపోవడంతో ఎవరికి వారు క్షేత్ర పరిధిలోని వ్యవసాయ పొలాల్లో షామియనాలు వేసుకొని వంటలు వండుకుని స్వామికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అయితే ప్రతియేటా తెలుగు నూతన సంవత్సరాది ప్రారంభం నుంచి వరుసగా నాలుగు నెలలు ప్రతి శనివారం భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటారని తెలిసిన స్థానిక దేవస్థాన అధికారులు భక్తుల తాకిడికి తగ్గట్లు ముందస్తు ఏర్పాట్లగురించి పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపించారు. దేవస్థాన అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని భక్తులు ఆరోపిస్తున్నారు.

## మద్యం సేవించి ట్రాక్టర్ నడిపిన వ్యక్తికి 20 రోజులు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం




**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె మే 24 (అఖండ భూమి న్యూస్):** నందివర్గం సబ్ ఇన్స్పెక్టర్ భూపాలుడు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ రోడ్డు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు ఎస్ఐ హెచ్చరిక. నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ మరియు విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా నందివర్గం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) భూపాలుడు పలుకూరు గ్రామంలోని చెల్ల మద్దిలేటి ఆఫీస్ సమీపంలో శనివారం విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో బనగానపల్లె మండలం, పలుకూరు గ్రామానికి చెందిన తలారి రమేష్ ఏబోయ రమేష్ (39, తండ్రి: వెంకటేశ్వర్లు) అనే వ్యక్తి మద్యం సేవించి ప్రమాదకరంగా ట్రాక్టర్ నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతనికి బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు నిర్ధారణ కావడం జరిగింది. దీంతో పోలీసులు సదరు ముద్దాయిపై కేసు నమోదు చేసి, బనగానపల్లె కోర్టు (×/ఏ ఆళ్లగడ్డ కోర్టు) లో హాజరుపరిచారు. కేసును విచారించిన గౌరవ న్యాయస్థానం ముద్దాయికి 20 రోజులు శిక్ష ఖరారు చేసింది. ఈ సందర్భంగా నందివర్గం సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసినట్లు అవుతుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# మే 27, 28 తేదీల్లో జగ్గంపేటలో డిజిటల్ మహానాడు

### టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి: మండల అధ్యక్షులు జీను మణిబాబు





**కాకినాడ జిల్లాజగ్గంపేట మే 24 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో శనివారం క్లస్టర్ ఇంచార్జ్ దేవరపల్లి మూర్తి ఆధ్వర్యంలో క్లస్టర్ పరిధిలో గల జగ్గంపేట, కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల బూత్ కమిటీ, యూనిట్ ఇంచార్జ్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల టీడీపీ అధ్యక్షులు జీను మణిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు 'ఇంధనం పొదుపు దేశానికి మేలుకొలుపు' అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఈ ఏడాది మహానాడును డిజిటల్ మహానాడుగా నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా మే 27, 28 తేదీల్లో జగ్గంపేట గోకవరం రోడ్‌లోని క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో జగ్గంపేట క్లస్టర్ సంబంధించి డిజిటల్ మహానాడు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అమరావతి వేదికగా సీఎం చంద్రబాబు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, పొలిట్ బ్యూరో సభ్యులు పాల్గొనే మహానాడును ఇక్కడ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తామని క్లస్టర్ ఇంచార్జ్ దేవరపల్లి మూర్తి తెలిపారు. క్లస్టర్ పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ రెండు రోజులు హాజరై డిజిటల్ మహానాడును వీక్షించి విజయవంతం చేయాలని మణిబాబు, అప్పలరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ టీడీపీ అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, కాట్రావులపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్‌లు వేములకొండ జోగారావు, పిలా మహేష్, గెద్దాడ సత్యవేణి, మారిశెట్టి గంగాధర్, నాండ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను, బూత్ కమిటీ ఇంచార్జ్‌లు వైభోగుల కొండబాబు యాదవ్, సాంబత్తుల చంద్రశేఖర్, నేదూరి గణేష్ , ముత్యాల సత్యనారాయణ, బండారు నాని, బిక్కిన బాబి, దేగల సత్తిబాబు, రీస్ రమణ, ముక్కా పాలు బాబు, కె చిన్ని, వాకా గోవింద్ రెడ్డి, ఈర్ల శ్రీను, తుమ్మల కిషోర్, గొర్రెలవీరబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ల్గొన్నారు.

## చోడవరంలో ఈనెల 30న మహిళా చైతన్య సదస్సు: ఎయిమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యమ్.అప్పారావు పిలుపు

-కరపత్రం ఆవిష్కరించిన 'ఎయిమ్' కమిటీ సభ్యులు

-దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలని డిమాండ్



**చోడవరం మే 24 (అఖండ భూమి న్యూస్):** చోడవరంలో ఈనెల 30వ తేదీన అంబేద్కర్ ఇండియా మిషన్ (ఏయిామ్ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'సునీల్ అన్నతో మహిళా చైతన్య సదస్సు'ను పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎయిమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యమ్. అప్పారావు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని ఆదివారం పిఎస్ పేటలో సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలనే ప్రధాన ఎజెండాతో ఎయిమ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఐపిఎస్ అధికారి పీవి సునీల్ కుమార్ ఈ సంఘాన్ని స్థాపించారని గుర్తుచేశారు. దేశంలో, రాష్ట్రంలో దళితుల హక్కుల కోసం, వారి రక్షణ కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే దళిత క్రైస్తవులను కూడా దళితులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా చట్టసభల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో దళితులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ జిల్లా అధ్యక్షులు చినదేముడు, జిల్లా కమిటీ సభ్యులు తీటి నూకరాజు, చోడవరం మండలం ప్రెసిడెంట్ రేగిన అప్పారావుతో పాటు పలువురు సంఘ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం మే 24 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాశ్రీ లలితా కామేశ్వరి నృత్యసదన్, తూర్పుగోదావరి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, శివాష్టకం, శంభో...శివశంభో తదితర గీతాలకు శ్రావ్యశ్రీ, నవ్యశ్రీ, దివ్యసింధు, నిత్యసంతోషి, భవ్యశ్రీ శృతి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## మూడు తరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు రక్షణ కల్పించాలి: తహసీల్దార్‌కు గిరిజన రైతుల వినతి

-సుద్ధలపాలెం, అడ్డల్లోవ గిరిజనులకు సిపిఎం మద్దతు

-అక్రమంగా ఖాళీ చేయిస్తే సహించేది లేదని హెచ్చరిక



**గొలుగొండ మే 24 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కంఠరాం పంచాయతీ సుద్ధలపాలెం, అడ్డల్లోవ గ్రామాలకు చెందిన గిరిజన రైతులు మూడు తరాలుగా, సుమారు 60 సంవత్సరాల నుండి తాము సాగు చేసుకుంటున్న భూములకు సాగుబడి నమోదు చేయాలని, తమకు రక్షణ కల్పించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సిపిఎం ఆధ్వర్యంలో రెండు గ్రామాలకు చెందిన గిరిజన రైతులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి తహసీల్దార్ కాకర నూకరాజుకు, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తమ ఆవేదనను తెలుపుతూ వినతిపత్రాలు సమర్పించారు. తరతరాలుగా జీడి మామిడి ఇతర పంటలు సాగు చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్న తమను కొందరు వ్యక్తులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 21వ తేదీన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తుని ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా వచ్చి, వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులు, మహిళలపై దౌర్జన్యానికి దిగారని, భూములు ఖాళీ చేసి వెళ్లాలని బెదిరించారని బాధితులు తెలిపారు. దశాబ్దాలుగా భూములను నమ్ముకుని బతుకుతున్న గిరిజనులను భయాందోళనకు గురిచేయడం దుర్మార్గమని సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి గిరిజన రైతులకు రక్షణ కల్పించాలని, భూములకు సాగుబడి నమోదు చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, మాజీ సర్పంచ్ మల్లేష్, బుంగ గంగరాజు, బెన్నాస్వామి, అర్జున్ రావు, మల్లేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఏలూరులో ఘనంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు



**ప్రత్తిపాడు, మే 24 (అఖండ భూమి న్యూస్):** ఏలూరులో ఘనంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ప్రత్తిపాడు మండలం ఏలూరులో ఘనంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ రొంగల సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు అడ్డాల త్రిమూర్తులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సత్య ప్రభ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటున్నారని కొనియాడారు. అలాగే పేద ప్రజలకు అండగా నిలుస్తూ, కార్యకర్తలకు బాసటగా ఉండటం ఆమె ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కీర్తి వెంకట సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు



**అఖండభూమి మే 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి వెంకటసుభాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కీర్తి వెంకటసుభాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేళంగి బుచ్చిరాజు, కేళంగి సూర్యారావు, మోర్త ప్రకాశరావు, కండిపల్లి రాజు, వాసంశెట్టి సూర్యఅర్జున్, పిల్లా శ్రీను, పిల్లా అప్పారావు, మోర్త కన్నయ్య, బత్తిన సత్తిబాబు, నామా బుజ్జి, కలిదిండి లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## 31న కామారెడ్డి కర్షల్ బిఈడి కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశం



**కామారెడ్డి , మే 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకురావాలనే ఉద్దేశంతో గత 20 సంవత్సరాలుగా మనం ప్రయత్నాలు చేస్తున్నా గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల కార్యక్రమంలో భాగంగా సెవెంత్ లింకు కెనాల్ అని ప్రకటించి ఆ తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసినప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరును 21, 22 లింకు కెనాల్ ను మన ప్రాంతానికి గోదావరి జిల్లాలో తరలిస్తామని ప్రకటించారు. పది సంవత్సరాలుగా మనల్ని ఆశల్లో ఉంచారు. ఈ మధ్యలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా లింకు కెనాల్కు ఎలాంటి నిధులు మంజూరు చేయకుండా దాచారం చేస్తున్నారు. కామారెడ్డి లసాధన సమితి తరపున రెండుసార్లు క్షేత్రస్థాయిలో పర్యటన జరిపి అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా సమితి జల సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 31న వచ్చే ఆదివారం కామారెడ్డిలో స్థానిక కర్షక్ బి.ఎడ్ కాలేజీ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. దీనికి స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, అందరూ హాజరై రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సందర్భంగా ఆదివారంఒక కరపత్రాన్ని విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జిల్లా కన్వీనర్ వై వెంకట్రామిరెడ్డి జలసాధన సమితి నాయకులు టి హనుమాన్లు కే వేణుగోపాల్ కె శ్రీనివాస్ పి అంజయ్య ఫిరంగి రాజేశ్వర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 5 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

రానున్న రోజుల్లో అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 24 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. ఈ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయడంతో పాటు రూ.45 వేల కోట్లకు పైగా చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేల సారవంతత దెబ్బతింటుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ మరియు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

**రేపటి నుండి మహిళా సాధికారిత కార్యక్రమాలు ప్రారంభం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రేపటి నుండి మే 25 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారిత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రతా అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వివిధ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మహిళల భద్రతపై అవగాహన, పోషణ కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవల బలోపేతం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, బాల్య వివాహాల నివారణ, మహిళల ఆరోగ్య పరీక్షలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలు, మండలాలు, పట్టణ స్థాయిలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఏసిఎల్బిఎల్ బి ఎన్‌వీ గిరి ఇంచార్జి, పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇవీ శ్రీకాంత్, ఇ=ఇూ దామోదర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల సేమియా చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

146 యూనిట్ల రక్త సేకరణ, రక్తదానానికి కదిలిన కామారెడ్డి యువత..

హెల్మెట్లను అందజేసి అభినందించిన పట్టణ సీఐ నరహరి..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆదిత్య హాస్పిటల్ సహకారంతో,కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులు చిలువేరి మారుతి లు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చిన కామారెడ్డి పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి మాట్లాడుతూ చిన్న పిల్లల ప్రాణాలను కాపాడడం కోసం ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులు చిలువేరి మారుతి,డాక్టర్ అజయ్ పేరాల,డాక్టర్ ఎన్ బాలు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని,రక్తదానం చేసిన రక్త దాతలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఖర్చు వెనకడుగు వేయకుండా హెల్మెట్లను అందజేయడం సామాజిక బాధ్యత కు నిదర్శనమని అన్నారు యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాలి సమాజ హితం కోసము ముందుకు కదలాలని అన్నారు రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంసా పత్రాలను హెల్మెట్లను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ నీల బాలు,చిలువేరి మారుతి,డాక్టర్ అజయ్ పేరాల,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్,జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకటేష్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చిలువేరి శ్రీదేవి,కోశాధికారి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ సభ్యులు డాక్టర్ జైపాల్ రెడ్డి ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,అనంతుల అఖిల్,మందుల రామచంద్రం, బట్టు బరద్వాజ్,వంశీ,తల సేమియా బ్లడ్ బ్యాంక్ సభ్యులు పాల్గొన్నారు.

# చండూరులో కత్తిపోట్ల కలకలం...!

ఇద్దరు యువకుల మధ్య ఘర్షణ, ఒకరికి తీవ్ర గాయాలు







**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 24 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు పురపాలక సంఘం పరిధిలో ఆదివారం ఇద్దరు యువకుల మధ్య చెలరేగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది..పట్టణ కేంద్రంలో ఇద్దరు యువకులు ఒకరిపై ఒకరు కత్తులతో దాడి చేసుకోవడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.పోలీసులు మరియు స్థానికుల కథనం ప్రకారం.. చండూరు పట్టణంలో ఇద్దరు యువకుల మధ్య ఏదో విషయమై తీవ్రమైన గొడవ జరిగింది. ఈ క్రమంలో వివాదం ముదరడంతో "నాగిళ్ళ నరేష్" అనే యువకుడు ఆగ్రహంతో ఊగిపోతూ.. దోటి శివ" అనే మరో యువకుడిపై కత్తితో విచక్షణారహితంగా దాడికి దిగాడు..ఈ దాడిలో శివ శరీరంపై కత్తితో తీవ్రమైన గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే చండూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు..గొడవకు కారణమైన యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..తీవ్రంగా గాయపడిన బాధితుడు శివను పోలీసులు తక్షణ చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..ఈ ఘర్షణకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత...!





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మే 24 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలం సల్కనూరు ఎక్స్ రోడ్డు సమీపంలో గల శ్రీ ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ ఆదివారం సందడిగా మారింది..నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకులు నకిరేకంటి కిరణ్ కుమార్ కుమార్తె, కుమారుల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం ఇక్కడ అత్యంత వైభవంగా నిర్వహించబడింది..ఈ శుభకార్యానికి మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వేడుకకు చేరుకున్న నాయకులకు నకిరేకంటి కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత కలసి నూతన పట్టువస్త్రాలు ధరించిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించి, వారికి అక్షితలు వేసి దీవించారు..చిన్నారులు ఆయురారోగ్యాలతో, ఉన్నత విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు..అనంతరం కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ వేడుకలో ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులతో పాటు నియోజకవర్గ, మండల స్థాయికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కిరణ్ కుమార్ అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..వచ్చిన వారందరికీ కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు...

# ముత్యాలమ్మ బోనాల పండుగకు హాజరైన మాజీ జెడ్పీటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద జరిగిన బోనాల పండుగ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు సీనియర్ జర్నలిస్ట్ పిన్నం రామచంద్రం. కొండ్ల గోపాల్. అనుమాల శ్రీనివాస్. కొండ్ల శ్రీనివాస్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఆధార్ ఉచిత అప్ డేట్ గడువు పొడిగింపు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 24 (అఖండ భూమి న్యూస్):** ఆధార్ కార్డును ఉచితంగా అప్డేట్ చేసుకునే గడువును భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యు డి ఎ ఐ ) జూన్ 14, 2027 వరకు పొడిగించింది. పౌరులు తమ గుర్తింపు, చిరునామాకు సంబంధించిన పత్రాలను మై ఆధార్ " పోర్టల్ ద్వారా ఆన్లైన్లో ఎటువంటి రుసుము లేకుండా అప్డేట్ చేసుకోవచ్చు. అయితే, ఈ వెసులుబాటు కేవలం ఆన్లైన్ సేవలకు మాత్రమే వర్తిస్తుందని, ఆధార్ కేంద్రాలకు వెళ్తే మాత్రం నిర్ణీత రుసుము చెల్లించాల్సి ఉంటుందని యు డి ఎ ఐ స్పష్టం చేసింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేగవంతం చేయాలి

రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అప్లోడ్ చేయాలి..

అదనపు కలెక్టర్ విక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్, లచ్చాపేట గ్రామాలను. అదనపు కలెక్టర్ విక్టర్ ఆదివారం సందర్శించారు. అనంతరం మాచారెడ్డి గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీపీసీ కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి (డీసీవో)తో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. తదుపరి భిక్కనూర్‌లోని సప్తగిరి పీబీఆర్ ఇండస్ట్రీస్‌ను సందర్శించి మిల్లర్‌తో మాట్లాడి ఎలాంటి ఆలస్యం లేకుండా రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు పెరగకుండా మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్శనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన : ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!






**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మే 24 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి, సుంకేనపల్లి మరియు రామపేట మండలం ఎల్లంకి, సిరిపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పాల్గొన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డిసిసి పున్న కైలాష్ నేత, ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లారీల రవాణా, హమాలీల అందుబాటు, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం పరిమాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు..రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు...ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు అభిమానులు శ్రేయోభిలాషులు, డీసీసీ పున్న కైలాష్ నేత టీం తదితరులు పాల్గొన్నారు...

# ఇలా చేస్తే మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు!














ఈ రోజుల్లో బ్యాంకింగ్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయి. సైబర్ మోసాల కారణంగా బ్యాంకు అకౌంట్‌లను మోసగాళ్లు హ్యాక్ చేసేస్తున్నారు. అందుకే బ్యాంక్ అకౌంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని ట్రిక్స్ పాటించడం వల్ల అకౌంట్‌ను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఆ ట్రిక్స్ ఏంటో తెలుసుకుందాం.. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. %యూ% తో ఖాతాను సురక్షితంగా ఉంచండి. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. తో ఖాతాను సురక్షితంగా ఉంచండి.

క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి. క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి.

నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్,ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి. నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్, ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి.

మీ మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి. మీ మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి.

సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హోటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు. సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హోటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు.

# కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 24 (అఖండ భూమి న్యూస్):** టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల సంబరాలు.. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఆదివారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాజకీయాల్లో కార్యకర్తల హృదయాలను గెలుచుకున్న నాయకుల్లో మహేష్ కుమార్ గౌడ్ పేరు ప్రత్యేకంగా వినిపిస్తుందని అన్నారు. సాధారణ కుటుంబం నుంచి రాజకీయాల్లో అడుగుపెట్టి, కష్టాన్ని నమ్ముకుని ఒక్కో మెట్టు ఎక్కుతూ నేడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే స్థాయికి ఎదగడం ఆయన పట్టుదలకు నిదర్శనం అన్నారు. రాజకీయాలు అంటే పదవులు కాదు.. ప్రజలకు సేవ చేయడమే అనే భావనతో ముందుకు సాగే మహేష్ కుమార్ గౌడ్, ఎప్పుడూ ప్రజల సమస్యలపై స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారు అని అన్నారు. గ్రామీణ సమస్యల నుంచి రాష్ట్ర స్థాయి అంశాల వరకు ప్రతి విషయంపై గళం వినిపిస్తూ, ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. పార్టీ కార్యకర్తలే అసలు బలం అన్న నమ్మకంతో వారిని ఎప్పుడూ ప్రోత్సహిస్తూ, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. సాధారణ జీవన విధానం, అందరితో కలిసిమెలిసి ఉండే స్వభావం, మాట ఇచ్చితే నిలబెట్టుకునే నమ్మకం మహేష్ కుమార్ గౌడ్‌ను ప్రజలకు మరింత చేరువ చేసింది. రాజకీయాల్లో విలువలు, నిబద్ధత ఇంకా ఉన్నాయని ఆయన తన ప్రవర్తనతో నిరూపిస్తున్నారు. పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త దిశను చూపిస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజాసేవే లక్ష్యంగా ఆయన కొనసాగుతున్న రాజకీయ ప్రయాణం మరింత విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో,ప్రధాన కార్యదర్శి, నిమ్మ విజయకుమార్ రెడ్డి, జూలూరి సుధాకర్,ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్,క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్,మాజీ కౌన్సిలర్లు,జమీల్, చింతల రవీందర్ గౌడ్,బల్ల శ్రీనివాస్,సునీల్ గౌడ్,శశి, నిరంజన్,సునీల్ గౌడ్,రాహుల్, ఆబిద్ మెహర్ బాబా గౌడ్, అరుణ్, హైమద్, పాండు, శ్రీకాంత్,ఆకాష్,ఉన్నారు.

## కొందరు మాత్రమే ధనవంతులుగా ఎలా మారుతున్నారు..

# మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఇవే!



ధనవంతులుగా మారడం అనేది కేవలం అదృష్టం లేదా కృషి మాత్రమే కాదు, ఆర్థిక క్రమశిక్షణ, ఆలోచనా విధానం, పెట్టుబడి వ్యూహాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ధనవంతులుగా మారినవారు సాధారణంగా కొన్ని ప్రత్యేకమైన అలవాట్లను, ఆలోచనా విధానాలను కలిగి ఉంటారు. కొందరు మాత్రమే సంపదను ఎలా కూడబెడుతున్నరు. మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఏమిటి అనే విషయాలను ఇప్పుడు వివరంగా చూద్దాం. డబ్బు సంపాదించే మనస్తత్వం ఉన్నవారు ఆర్థికంగా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. అవి స్వల్పకాలికంగా ఉండవచ్చు, లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. ఆ లక్ష్యాలను సాధించడానికి ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకొని, దానికి కట్టుబడి ఉంటారు. కేవలం ఒకే ఆదాయ వనరుపై ఆధారపడకుండా, అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవడంపై దృష్టి పెడతారు. పక్క వ్యాపారాలు, వివిధ రకాల పెట్టుబడులు వంటి వాటి ద్వారా తమ సంపాదనను పెంచుకుంటారు. అంతేకాదు.. మధ్య తరగతి వారికి డబ్బున్న వారికి ఆలోచన, ఆచరణల్లో ఈ తేడాలుంటాయని నిపుణులు చెప్తున్నారు. పొదుపు, తెలివైన పెట్టుబడులు: సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని నిరంతరం పొదుపు చేస్తారు. ఈ పొదుపు చేసిన డబ్బును స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్, లేదా ఇతర లాభదాయక వ్యాపారాలలో పెట్టుబడిగా పెట్టి తమ సంపదను వృద్ధి చేసుకుంటారు. వీరికి "ఖర్చులు పోగా మిగిలింది పొదుపు" అనే ఆలోచన ఉండదు, "పొదుపు చేయగా మిగిలింది ఖర్చు" అనే సూత్రాన్ని పాటిస్తారు. అప్పులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం: వ్యక్తిగత అవసరాల కోసం అప్పులు చేయకుండా, వ్యాపార విస్తరణ లేదా ఆస్తి సంపాదన వంటి రాబడినిచ్చే పనుల కోసం అప్పులను తీసుకుంటారు. అప్పు తీసుకున్న దానికంటే ఎక్కువ రాబడినిచ్చే విధంగా వాటిని వినియోగించుకుంటారు. లెక్కించబడిన రిస్క్‌లు తీసుకోవడం: వ్యాపారంలో, పెట్టుబడులలో రిస్క్ తీసుకోవడానికి వెనుకాడరు. అయితే, అది కేవలం గుడ్డిగా కాకుండా, ప్రణాళికాబద్ధంగా, లెక్కించబడిన రిస్క్‌గా ఉంటుంది. నిరంతర అభ్యాసం, ఆర్థిక పరిజ్ఞానం: ఆర్థిక విషయాలపై నిరంతరం నేర్చుకుంటూ ఉంటారు. మార్కెట్ పోకడలను అర్థం చేసుకుంటారు, ఆర్థిక విశ్లేషణ చేస్తారు. తమ నైపుణ్యాలను, ఆర్థిక జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ ఉంటారు. ఖర్చులను నియంత్రించుకోవడం: సంపాదించినంత ఖర్చు చేయకుండా, అనవసరమైన ఖర్చులను తగ్గించుకుంటారు. వారికి అవసరమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేస్తారు. ఇది పెట్టుబడులకు ఎక్కువ డబ్బును కేటాయించడానికి సహాయపడుతుంది. మధ్య తరగతి వారు చేసే సాధారణ పొరపాట్లు అనేక మంది మధ్య తరగతి ప్రజలు అదే స్థితిలో ఉండిపోవడానికి కొన్ని సాధారణ పొరపాట్లు కారణం అవుతాయి. నిర్దిష్ట ఆర్థిక ప్రణాళిక లేకపోవడం: చాలా మంది మధ్య తరగతి ప్రజలకు భవిష్యత్తు కోసం స్పష్టమైన ఆర్థిక లక్ష్యాలు, వాటిని చేరుకోవడానికి ఒక ప్రణాళిక ఉండదు. ఎక్కడికి వెళ్లాలో తెలియకపోతే, ఎప్పుడూ అక్కడికే చేరుకోలేరు అన్నట్లు. ఆదాయాన్ని బట్టి ఖర్చులను పెంచుకోవడం: ఆదాయం పెరిగినప్పుడల్లా ఖర్చులను కూడా విపరీతంగా పెంచుకుంటారు. కొత్త జీతం పెరగ్గానే పెద్ద ఇల్లు, కొత్త కారు, ఖరీదైన గాడ్జెట్‌లు కొనడం వంటి "లైఫ్‌స్టైల్ ఇన్ఫ్లేషన్" వల్ల పొదుపు చేయలేకపోతారు. తక్కువ పొదుపు లేదా అత్యవసర నిధి లేకపోవడం: "ఖర్చులు పోగా మిగిలింది పొదుపు" అనే విధానాన్ని అనుసరించడం వల్ల పెద్దగా పొదుపు చేయలేరు. అత్యవసర పరిస్థితుల కోసం (ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం) కనీసం ఆరు నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోకపోవడం ఒక పెద్ద లోపం. అనవసరమైన అప్పులు: క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు వంటి వాటిపై అధిక వడ్డీకి అప్పులు తీసుకుని, వాటిని విలాసవంతమైన లేదా తక్షణ ఆనందం ఇచ్చే ఖర్చుల కోసం వాడతారు. ఇది అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తుంది. పెట్టుబడులపై సరైన అవగాహన లేకపోవడం: పెట్టుబడుల గురించి సరైన జ్ఞానం లేకపోవడం, లేదా నష్టభయం (రిస్క్) తీసుకోవడానికి భయపడటం వల్ల తమ డబ్బును కేవలం పొదుపు ఖాతాలలో లేదా తక్కువ రాబడినిచ్చే పథకాలలో మాత్రమే ఉంచుతారు. ద్రవ్యోల్బణం వల్ల డబ్బు విలువ తగ్గుతున్నా, దాన్ని అధిగమించే రాబడిని పొందలేకపోతారు. సామాజిక పోలిక: ఇతరులు కొన్న వస్తువులను తాము కూడా కొనాలనే సామాజిక ఒత్తిడి, లేదా ప్రదర్శనా వాంఛతో అనవసరమైన, ఖరీదైన ఖర్చులు చేస్తారు. ఒకే ఆదాయ వనరుపై ఆధారపడటం: ఉద్యోగం లేదా ఒకే వ్యాపారంపై ఆధారపడి, అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించరు. ఇది ఆర్థికంగా బలహీనపరుస్తుంది. ఆర్థిక విద్యను విస్మరించడం: డబ్బును ఎలా నిర్వహించాలి, పెట్టుబడులు ఎలా పెట్టాలి, పన్నులు ఎలా తగ్గించుకోవాలి వంటి ఆర్థిక విషయాలపై నేర్చుకోవడానికి ఆసక్తి చూపరు. ఈ జ్ఞానం లేకపోవడం వల్ల చాలా పొరపాట్లు చేస్తారు.

# ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు...!

తోపుచెర్లలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో కేక్ కటింగ్





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మే 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరిగాయి..మాడుగులపల్లి మండలం తోపుచెర్ల గ్రామంలో ఆదివారం నాడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత హాజరయ్యారు..గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలో వారిద్దరూ కలిసి ఉమ్మడిగా జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు వారు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు..బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రజా రంజక పాలనకు వారి సేవలు ఎంతో అమూల్యమైనవి అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు..ఈ వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పీసీసీ, డీసీసీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామానికి చెందిన ప్రముఖులు, పెద్ద సంఖ్యలో అభిమానులు, పార్టీ శ్రేయోభిలాషులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..మహేష్ కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది..కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు...

# బెల్లంపల్లి నాది ఒడ్డున యువకుడు ఆత్మ హత్య





**బెల్లంపల్లి మే 24(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తికి చెందిన కోడి శ్రీకాంత్ అనే వ్యక్తి శనివారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో స్థానిక కంటా చౌరస్తలోని ఓర్డింగ్ బోర్డు కు ఉరివేసుకొని మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే..కోడి శ్రీకాంత్ బూడిదగడ్డ బస్తీ నివాసి,కూలి నాలి చీకొని జీవనం సాగిస్తూనేవాడు శ్రీకాంత్ తండ్రి చిన్నా వయసులోనే చనిపోవడంతో కుటుంబపోషణ కష్టంగా మరడంతో అన్న శ్రీనివాస్,అమ్మ సమ్మక్కలు మృతుడు శ్రీకాంత్ తో సహా కూలి చేస్కుంటు జీవనం సాగిస్తున్నారు. కొద్ది రోజులుగా శ్రీకాంత్ తాగుడుకు బానిస్సయ్యి కూలి ఎక్కడ దొరకక మనస్థాపనికి గురయ్యి శనివారం ఉరివేసుకొని మృతి చెందాడు.పోలీస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సొమ్ముల పెట్టె దొరికెరా..



నేను ఎనిమిదేళ్ల పిల్లగా ఉన్నప్పుడు మా కజిన్ పెళ్లికోసం రాయపర్తి వెళ్లాం. ఆ ప్రయాణంలోమా అమ్మ సందూక మిస్ అయ్యింది. బస్సు దిగేటప్పుడు అమ్మ బ్యాగు పట్టుకుని దిగితే.. పైనున్న పెట్టెను నర్సి తీసుకొచ్చాడట. ఇంటికి వచ్చాక తెలిసింది.. అది మనది కాదని. ఇక అందరూ నర్సిని.. "ఏంది పిలగా! గది తెల్వలేదా?! పదహారేండ్ల పిలగానివి. ఎందుకొచ్చినట్టు? పెట్టె సరిగ్గ దింపుకోవద్దా? గిప్పుడు చూడు, అండ్ల ఉన్నవి ఎవరు తెచ్చిస్తరు? నువ్వు తెస్తవా?" అని నేరం అతనిదేనని నిర్ధారించారు. "వాడెవడో వానిపెట్టె మీరు దింపుకోని ఇటు రాంగనే.. వాడుకూడా మజ్జల ఎక్కడ్నో దిగిపోతె అయిపాయె! మీరు ఎతికినా వాణ్ని ఎక్కడ దొరుకబడ్తరు?!" అని మరో అపశకున పక్షి అనడం.. ఇలా ఎవరికి తోచింది వాళ్లు మొదలుపెట్టారు. దాంతో అమ్మకు బాగా ఏడుపు వచ్చింది. ఆ పెట్టెలోనే అమ్మ పట్టుచీరలు, మా కొత్త బట్టలతోబాటు నగలన్నీ ఉన్నాయి మరి. అంత నిస్సహాయతలోనూ.. "నర్సిగాడినేం అనకండి. వాణి తప్పేమున్నది. నేనే చూసుకుంటే అయిపోయేది" అన్నది. మా అత్తమ్మ వచ్చి కూడా ఏం చేయాలో ఏం చెప్పాలో తోచక.. "ఏం కాదులేవే శకుంతలా! నా బట్టలు కట్టుకుందువు. నువ్వు ముందుగాల మొహం కడుక్కోని చాయ్ తాగు" అన్నది. అక్కడున్న వాళ్లందరికీ మంచి టాపిక్ దొరికినట్టయి.. తమ తెలివితేటలతో రకరకాల ఊహాగానాలు చేసి చక్కటి స్క్రీన్‌ప్లేతో వివరించడం, చర్చించడం చేశారు. కాసేపటికి పెళ్లి కూతురు తండ్రి భద్రాద్రి మామయ్య (మేము ఆయన్ని రాయపర్తి మామయ్య అనేవాళ్లం) పెళ్లి పనుల్లో ఉన్నవాడల్లా వచ్చి.. "ఏం గాదు! నేను పొయ్యి ఎట్లనన్న వాణ్ని పట్టుకొని.. నీ పెట్టె నీకు తెచ్చిస్త! నువ్వు భయపడకు చెల్లే!" అని.. అందరితోటి "మీరంత చుట్టుచేరి దాన్ని ఏడిపిస్తున్నరా! ఏం గాదు, రేపు పొద్దున సూర్యుడు పొడిచే లోపల నేను తేకుంటె.. నా పేరు తీసి వేరే పేరు పెట్టుకుంట" అని అందర్నీ నవ్వించాడు.

వెంటనే తన పరపతిని ఉపయోగించి ఖమ్మంకు ట్రంక్‌కాల్ బుక్‌చేసి బస్‌స్టాండుకు ఆ బస్సులో పెట్టె సంగతి సమాచారం అందించాడు. పోలీసులకు కూడా చెప్పి ఉంచాడు. ఆ పెట్టెలో ఏమేం ఉన్నాయో అమ్మను అడిగితే.. అమ్మ ఆ బాధలో, కంగారులో వెంటనే ఏమీ చెప్పలేక పోయింది. దాంతో సూర్యం చిన్నాన్న (మా అమ్మకు మేనమామ కొడుకు.. కానీ, అక్కా %-% తమ్ముళ్లలా పెరిగారు) తనకు గుర్తున్నవన్నీ చెప్పాడు. మొత్తానికి మామయ్య తన కూతురు పెళ్లి ఆ మర్నాడు ఉన్నా, కొన్ని పనులు వేరేవాళ్లకు అప్పజెప్పి వెంటనే.. వీళ్లు తెచ్చిన సందూక తీసుకొని జీపులో బయల్దేరి ఖమ్మం వెళ్లాడు. అప్పటికే బస్సు ఖమ్మంలో ఆగగానే కంట్రోలర్ బస్సు దగ్గర రెడీగా ఉన్నాడట. మా పెట్టె తీసుకుని అతనెవరో దిగబోతుంటే ఆపి.. "ఈ పెట్టె గురించి తారుమారైందని కంప్లయింట్ ఒచ్చింది. మీరు కొంచెం సేపు ఆగండి" అన్నాడట. "ఎందుకైతది? ఈ సందూక నాదే!" అన్నాడట అతను. "అయితే అండ్ల ఏమున్నయో చెప్పండి! వేరేవాళ్లు గూడ ఒస్తున్రు. వాళ్లు ఒచ్చినంక వాండ్లనుగూడ అడుగుతం. మీ ఇద్దరి ముంగటనే పెట్టె పలగ్గొట్టి చూద్దాం. ఎవరు చెప్పింది కరెక్ట్ అయితె వాళ్లకు ఇచ్చేస్తం!" అన్నాడట కంట్రోలర్. ఆ ప్రయాణికుడు కొంచెంసేపు గునిసి.. "మొదలు వాళ్లు చెప్పనియ్యండి" అన్నాడట.

ఈలోగా మామయ్య వెళ్లడం.. తను పట్టుకెళ్లిన లిస్టు ఇవ్వడం చేసేసరికి ఇద్దరు పోలీసులు కూడా వచ్చారట. అతడు మొదట తన దాంట్లో డబ్బు ఉందని అన్నాడు గానీ.. పోలీసులను చూసి మారు మాట్లాడకుండా తన పెట్టె తీసుకుని వెళ్లిపోయాడు. సహాయం చేసినందుకు వాళ్లకు మామయ్య దావత్ (ఇప్పటి రోజుల్లో ట్రీట్) ఇచ్చి.. ఆ మధ్యరాత్రి పెట్టె తీసుకుని విజయవంతంగా ఇంటికి వచ్చాడు. ఆ మర్నాడు మామయ్య.. "చూసిన్రా.. ఏడు సముద్రాల అవతల ఉన్నా సరే, సూర్యోదయం లోపల సందూక పట్టుకొని ఒస్తానన్నానా లేదా?!

ఏం లాభం.. ఈ దేశపు మహారాజు అర్ధరాజ్యం, అందమైన రాజకుమారిని ఇస్తానని ఇంకా ఒస్తులేడేంది?!" అని తన సహజ ధోరణిలో అందర్నీ నవ్వించాడు. "చాలు.. సంబడం! బిడ్డ పెండ్లి చేసుకుంట అవ్వేం మాటలు?!" అని జానకి అత్తమ్మ చురచురా చూసింది. "లేకపోతే.. మా చెల్లెలి ఆభరణముల పేటిక పోవుటయా?! అదియునూ నేనుండగానే ?!"

అని మామయ్య ఇంకా నవ్వాడు. పెళ్లిలో కూడా ఎవరో ఒకరు.. "నీ పెట్టె పోయిందటగద !" అని అమ్మను అడుగుతూనే ఉన్నారు. అమ్మ ఓపిగ్గా.. "అవును! పోయి భద్రాద్రి అన్నయ్య వల్ల దొరికింది" అని చెబుతూనే ఉంది. ఆ పెళ్లి మహా వైభవంగా జరిగింది. మధ్యాహ్నం భోజనాల తాలూకూ ఆఖరి బంతి అయ్యేసరికి రాత్రి భోజనాల వేళయ్యి వండేవాళ్లు, వడ్డించేవాళ్లు తీరిక లేకుండా పని చేస్తూనే ఉన్నారని చెప్పుకొన్నారు. పిల్లలమంతా పెళ్లి కూతురైన మా వదిననూ, పెళ్లి కొడుకునూ, ఆ పెళ్లి తంతునూ చూస్తూనే ఉన్నాం తప్ప..

ఆటలాడుకోవడానికి కూడా వెళ్లలేదు. ఆ పెళ్లిలోనూ, ఆ తరువాత వారం రోజులకే మా ఊళ్లో జరిగిన మా మేనత్త కూతురి పెళ్లిలోనూ బ్యాండ్ వాళ్లు మొత్తం 'దసరా బుల్లోడు' పాటలే వాయిస్తూ హోరెత్తిస్తుంటే.. వింతగా అనిపించింది.

# సీనియర్ హీరోల జోడీలు - వెంకీ మామ డిఫరెంట్ రూట్!



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సీనియర్ స్టార్ హీరోల చిత్రాలకు హీరోయిన్లను ఎంపిక అన్నది ఎప్పుడూ పెద్ద టాస్క్. మారుతోన్న కాలంతో పాటు కథలు మారుతున్నా? 60 ప్లస్ వయసున్న అగ్ర హీరోల సరసన గ్లామర్ పరంగా, పర్‌ఫార్మెన్స్ పరంగా సెట్ అయ్యే జోడీలను వెతకడం సవాలుగా మారుతోంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో సీనియర్ హీరోల తదుపరి ప్రాజెక్టులలో కథానాయికల ఎంపిక ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. కొందరు హీరోలు కలిసొచ్చిన పాత జోడీల వైపే మొగ్గు చూపుతుండగా? మరికొందరు మాత్రం సరికొత్త కాంబినేషన్లతో ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఈ జాబితాలో ముందుగా నందమూరి బాలకృష్ణ గురించి చెప్పుకోవాలి. బాలయ్య తాజా చిత్రాల కోసం ప్రయోగాలకు వెళ్లకుండా ఇప్పటికే అలవాటైన, బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ రేట్ ఉన్న సీనియర్ హీరోయిన్లనే ప్రిఫర్ చేస్తున్నారు. లేడీ సూపర్‌స్టార్ నయనతార లేదా బాలీవుడ్ వెర్సటైల్ నటి విద్యాబాలన్ వంటి పరిచయమున్న నటీమణులతోనే స్క్రీన్ షేర్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. సీనియర్ భామలైతేనే బాలయ్య ఇమేజ్‌కు, ఆయన చేసే హుందాతనమైన పాత్రలకు పర్‌ఫెక్ట్‌గా సెట్ అవుతారని దర్శకులు భావిస్తున్నారు. మరోవైపు కింగ్ అక్కినేని నాగార్జున రూట్ కూడా ఇలాగే ఉంది. 90వ దశకంలో నాగార్జున - టబు కాంబినేషన్ వెండితెరపై ఎంతటి మ్యాజిక్ క్రియేట్ చేసిందో తెలిసిందే. -నిన్నే పెళ్లాడుతా-, -ఆవిడా మా ఆవిడే- వంటి క్లాసిక్ హిట్స్ తర్వాత ఈ క్రేజీ కాంబో మళ్లీ ఇన్నాళ్లకు తెరపైకి రానుండటం హాట్ టాపిక్‌గా మారింది. ఇద్దరి మధ్య ఉండే కెమిస్ట్రీ ఐకానిక్ కావడంతో మరోసారి వింటేజ్ జోడీని వెండితెరపై చూడటానికి అక్కినేని అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి విషయానికి వస్తే.. దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్టులో హీరోయిన్ ఎంపిక పూర్తయినట్లు తెలుస్తోంది. గతంలో -ఖైదీ నెంబర్ 150-, -ఆచార్య- చిత్రాలలో చిరు సరసన మెరిసిన చందమామ కాజల్ అగర్వాల్ కే కొత్త సినిమాలో మరోసారి అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. సీనియర్ హీరోల లీగ్‌లో కాజల్ కు క్రేజ్ ఉండటం, మెగాస్టార్‌తో మంచి సింక్ ఉండటంతో మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇలా సీనియర్ స్టార్లందరూ సేఫ్ జోన్‌లో పాత జోడీల వైపు వెళ్తుంటే విక్టరీ వెంకటేష్ మాత్రం పూర్తిగా భిన్నమైన రూట్ ఎంచుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కోసం వెంకీ కోసం ఏకంగా కీర్తి సురేష్ తో జతకడుతున్నారని సమాచారం. ఇప్పటి వరకూ కీర్తి ఏ సీనియర్ స్టార్ తోనూ నటించలేదు. తొలిసారి వెంకీతోనే ఆ ఛాన్స్ తీసుకుంటుంది. దీంతో వెండి తెరపై ఈ కాంబినేషన్ ఎలా ఎంటుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. సీనియర్ హీరోల చిత్రాలలో హీరోయిన్ల ఎంపిక గ్లామర్ కోసమే కాదు. కథా బలం కూడా నటి ఎంపికలో అత్యంత కీలకమైందే.



# పైకి నరహంతకుడులా కనిపించినా ఎన్టీఆర్ పాత్రలో ట్విస్ట్ ఇదే!

టాలీవుడ్ మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్.. కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న'డ్రాగన్' చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలేర్పడిన సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన టీజర్ వెబ్ లో సునామీ స్పీడ్ తో దూసుకువెళ్లింది. తాజా ఇంటర్వ్యూలో దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు సంబంధించిన పలు సంచలన విషయాలను షేర్ చేస్తూ ఎన్టీఆర్ పాత్రలోని ఒక షేడ్ గురించి ప్రత్యేకించి నొక్కి చెప్పారు. ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత కాస్ట్లీ విలన్‌గా ఈ చిత్రంలో ఎన్టీఆర్ క్యారెక్టర్‌ను డిజైన్ చేశామని తమలో తాము జోక్ చేసుకుంటూ ఉంటామని నీల్ వెల్లడించారు. తాను ఇప్పటివరకు రాసిన పాత్రలన్నింటిలోనూ తారక్ పోషిస్తున్న పాత్ర అత్యంత డార్క్ - నెగెటివ్ షేడ్స్ కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ అంతటి భారీ మాస్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ హీరో ఇలాంటి ఒక ప్రయోగాత్మక, రిస్కీ పాత్రను చేయడానికి ఒప్పుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ పాత్రను 'లూగర్ - ది అసస్సిన్ ఇన్ చీఫ్' అనే పేరుతో ఒక హంతకుడిగా పరిచయం చేయడం వెనుక తనకు చాలా స్పష్టత ఉందని.. ప్రేక్షకులను తప్పుదోవ పట్టించకూడదనే అలా చేశామని నీల్ తెలిపారు. 'లూగర్' అనేది ఒక రకమైన పిస్టల్ లేదా గన్ పేరు నుండి తీసుకున్నామని.. దీనికి సినిమాలో ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ సినిమా ముగింపు సీన్‌ను లాక్ చేసిన తర్వాత... ఆ పాయింట్‌కు హీరో క్యారెక్టరైజేషన్‌ను సరిగ్గా జస్టిఫై చేయడానికి తనకు దాదాపు 3 సంవత్సరాల సమయం పట్టిందని అన్నారు. కేజీఎఫ్ (రాకీ), సలార్ (దేవా), డ్రాగన్ (లూగర్) లతో కూడిన తన గ్రే-షేడ్స్ (మారల్లీ కాంప్లెక్స్) క్యారెక్టర్ల ట్రయాలజీలో ఇదే చివరి చిత్రమని ప్రశాంత్ నీల్ అధికారికంగా ప్రకటించారు. ఈ మూడు కథలు కూడా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాలంలోనే మొదలవుతాయని.. ఆ కాలంలో సామ్రాజ్యాలు స్థాపించడానికి ఉన్న అవకాశాలు తనను బాగా ఆకర్షించాయని డైరెక్టర్ చెప్పారు. అయితే తన గత చిత్రాల్లా కాకుండా.. ఈ సినిమా ముంబై, కోల్‌కతా వంటి నిజమైన నగరాల నేపథ్యంలో ఒక అరాచక (డిస్టోపియన్) వాతావరణంలో సాగుతుందని తెలిపారు. బ్రిటీషర్లు భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్లే సమయంలో.. ఆ తర్వాత సాగిన ఓపియం (నల్లమందు), హెరాయిన్ డ్రగ్స్ వ్యాపారాల బ్యాక్‌డ్రాప్‌లో ఈ కథ నడుస్తుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్టీఆర్‌కు డ్రామా -కథా ఎమోషన్లపై అద్భుతమైన పట్టు ఉందని, -మహాభారతంలో అసలైన విజేత శకుని- అని ఎన్టీఆర్ చెప్పిన మాట తనను బాగా ఆలోచింపజేసిందని గుర్తుచేసుకున్నారు. ఈ అసస్సిన్ పాత్ర కోసం ఎన్టీఆర్ ఎంతో అంకితభావంతో పని చేసారని, పాత్ర పర్ఫెక్షన్ కోసం తారక్ చాలా కష్టపడ్డారని కొనియాడారు. ఈ సినిమాలో కేవలం హీరో మాత్రమే కాకుండా అనిల్ కపూర్, రుక్మిణీ వసంత్ వంటి ప్రతి ఒక్క పాత్రకూ ఒక బలమైన బ్యాక్ స్టోరీ ఉంటుందని.. పాత్రలే కథను ముందుకు నడిపిస్తాయని చెప్పారు. అలాగే, విజువల్స్ పరంగా తన గత చిత్రాలలా కెమెరాను విపరీతంగా తిప్పకుండా.. ఈసారి చాలా లేజీగా వాడుతూ నటీనటుల పర్ఫార్మెన్స్‌ను క్యాప్చర్ చేయడానికి ప్రాధాన్యత ఇచ్చానని నీల్ తెలిపారు. ఇంటర్వ్యూ ముగింపులో ప్రశాంత్ నీల్ ప్రేక్షకులకు ఒక ఊహించని పెద్ద సర్ప్రైజ్ ఇచ్చారు. -డ్రాగన్- గ్లింప్స్ చూసి ఇదొక డార్క్ గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటే పొరపాటని హెచ్చరించారు. పైకి నెగెటివ్ షేడ్స్, డ్రగ్స్ మాఫియా, హంతకుడి పాత్రలా కనిపించినా.. అంతిమంగా తాము ఇండియన్ స్క్రీన్‌పై అత్యంత అద్భుతమైన దేశభక్తి చిత్రాన్ని చూపించబోతున్నామని స్పష్టం చేశారు. ప్రశాంత్ నీల్ మార్క్ డార్క్ డిస్టోపియన్ యాక్షన్‌కు.. ఎన్టీఆర్ నటనకు తోడు ఈ -దేశభక్తి- అనే కోణం తోడవడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి.





# మెగా 158 ప్రారంభం



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 158వ చిత్రం గురువారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్నారు. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత చిరంజీవి-బాబీ కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలేర్పడ్డాయి. ముహూర్తపు సన్నివేశానికి అగ్ర హీరో పవన్‌కల్యాణ్ క్లాప్‌నివ్వగా, సుస్మిత కొణిదెల కెమెరా స్విఛాన్ చేశారు. తొలిషాట్‌కు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. మాస్‌తో పాటు క్లాస్‌నూ అలరించేలా దర్శకుడు బాబీ కొల్లి అద్భుతమైన కథను సిద్ధం చేశారని, మెగాభిమానులకు ఓ పండగలా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ తెలిపారు. శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. అనశ్వర రాజన్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: విజయ్ కార్తీక్ కన్నన్, సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, సంభాషణలు: భాను-నందు, స్క్రీన్‌ప్లే: కోన వెంకట్, కె.చక్రవర్తి రెడ్డి, రచన-దర్శకత్వం: బాబీ కొల్లి.

# సాంగ్ షూట్‌తోనే హైప్ పెంచిన వారణాసి.. రాజమౌళి మాస్టర్ ప్లాన్ ఇదే!

టాలీవుడ్‌లో భారీ సినిమాలంటే సాధారణంగా సంవత్సరాల పాటు కొనసాగే షూటింగ్‌లు, తరచూ వాయిదాలు, అప్‌డేట్స్ కోసం ఎదురుచూసే అభిమానులు గుర్తుకొస్తారు. కానీ దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి విషయంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ ఊహించిన దానికంటే వేగంగా సాగుతుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పలుమార్లు లొకేషన్ మారుస్తూ విభిన్న షెడ్యూల్స్ పూర్తి చేసిన చిత్రబృందం ప్రస్తుతం హైదరాబాద్‌లోని కాటేదాన్ ప్రాంతంలో ప్రత్యేకంగా వేసిన భారీ సెట్‌లో కీలకమైన సాంగ్ షూటింగ్ లో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ షూటింగ్ లో మహేష్ బాబు కూడా పాల్గొనడం విశేషం. రాజమౌళి గత సినిమాల ట్రాక్ రికార్డ్ చూస్తే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి ప్రాజెక్టులు సంవత్సరాల పాటు షూటింగ్ జరుపుకున్నాయి. కానీ వారణాసి విషయంలో మాత్రం ఆయన ప్లానింగ్ పూర్తిగా కొత్త దిశలో సాగుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముందుగానే పూర్తి ప్రీ విజువలైజేషన్, షెడ్యూల్ ప్లానింగ్, మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగం వంటి అంశాల వల్ల షూటింగ్ వేగం పెరిగిందని టాలీవుడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా ప్రతి షెడ్యూల్‌ను కచ్చితమైన టైమ్‌లైన్‌తో పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. ఇదే ఇప్పుడు అభిమానుల్లో మరింత నమ్మకాన్ని పెంచుతోంది. ఎందుకంటే భారీ అంచనాలున్న సినిమాలు ఆలస్యం కాకుండా ప్లాన్ ప్రకారం ముందుకు సాగడం చాలా అరుదుగా కనిపించే విషయం. కాగా ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ గా కనిపించనున్నారు. ఇప్పటికే ఈ కాంబినేషన్ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తిని పెంచింది. ఇక రాజమౌళి స్టైల్‌లో కథను గ్లోబల్ లెవల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్నారని ప్రచారం సాగుతోంది. తాజాగా జరుగుతున్న సాంగ్ షూట్ కూడా కేవలం సాంగ్ కోసమే కాకుండా కథలో కీలకమైన విజువల్ టర్నింగ్ పాయింట్‌గా ఉండబోతుందనే చర్చ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. రాజమౌళి సినిమాల్లో పాటలు కూడా కథను ముందుకు తీసుకెళ్లేవిగా నిలుస్తాయనే విషయం తెలిసిందే. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో పెద్ద ఆకర్షణగా మారింది. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత రాజమౌళి- కీరవాణి కాంబినేషన్ నుంచి వస్తున్న ఆల్బమ్ కావడంతో



మ్యూజిక్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక నిర్మాతలు కెఎల్ నారాయణ, ఎస్.ఎస్ కార్తికేయ ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విజువల్స్, యాక్షన్ ఎపిసోడ్స్, ఇంటర్నేషనల్ లొకేషన్స్ పరంగా వారణాసి భారతీయ సినిమాకు కొత్త స్థాయి తీసుకురాబోతుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ స్పీడ్ చూస్తుంటే వారణాసి కేవలం మరో రాజమౌళి సినిమాలా కాదు, ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌ను మార్చే ప్రాజెక్ట్‌గా నిలవొచ్చనే అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే అభిమానులు ప్రతి చిన్న అప్‌డేట్‌ను వైరల్ చేస్తుండగా, 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో అన్న ఆసక్తి రోజు రోజుకూ పెరుగుతోంది.

# 'మెరుపు' మెమొరీస్ పెద్దితో చరణ్ కోరిక తీరుతున్నట్లేనా?

ముఖ్యంగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకున్నా.. మెరుపు ఆగిపోవడం బాధ కలిగించిందని ఆయన చెప్పడంతో మళ్లీ ఆ ప్రాజెక్టు గురించి చర్చ మొదలైంది.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అప్ కమింగ్ మూవీ పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఆ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ద్వారా తనకు ఎన్నాళ్లుగానో ఉన్న కోరిక నెరవేరుతోందని ఇటీవల ప్రమోషన్స్ లో చరణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకున్నా.. మెరుపు ఆగిపోవడం బాధ కలిగించిందని ఆయన చెప్పడంతో మళ్లీ ఆ ప్రాజెక్టు గురించి చర్చ మొదలైంది. మెరుపు అనేది రామ్ చరణ్ కెరీర్ లో ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ అయిన సినిమా. మగధీర వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత చరణ్ మార్కెట్ ఒక్కసారిగా పెరిగిన సమయంలో ఆ ప్రాజెక్ట్ అనౌన్స్మెంట్ వచ్చింది. కోలీవుడ్ డైరెక్టర్ ధరణి దర్శకత్వంలో 2010 ఏప్రిల్ 30న ఆ సినిమా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత ఆర్ బీ చౌదరీ తన సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించేందుకు ముందుకొచ్చారు. లాంచింగ్ రోజు మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టడం అప్పట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ సినిమాను కంప్లీట్ ఫుట్ బాల్ స్పోర్ట్స్ లవ్ స్టోరీగా ప్లాన్ చేశారు. చిరంజీవి కెరీర్ లో వచ్చిన విజేత తరహాలో ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందించాలని భావించారు. అందుకే ఆ కథపై చరణ్ కూడా ప్రత్యేక ఆసక్తి చూపినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. హీరోయిన్ ఎంపిక విషయంలో పలుమార్లు మార్పులు చోటుచేసుకున్నాయి. మొదట బాలీవుడ్ నటి షాజన్ పదాంసీ పేరు వినిపించగా, తర్వాత కాజల్ అగర్వాల్ ను ఫైనల్ చేశారు. అయితే డేట్స్ సమస్యల కారణంగా ఆమె తప్పుకోవడంతో మరో హీరోయిన్ కోసం ప్రయత్నాలు జరిగాయి. షూటింగ్ మొదలయ్యేలోపే సినిమాకు ఆటంకాలు మొదలయ్యాయి. అయితే అసలు సమస్య బడ్జెట్ దగ్గర వచ్చి ఆగిపోయిందని తెలుస్తోంది. మొదట ఆ సినిమాకు సుమారు రూ.35 కోట్ల బడ్జెట్ అనుకున్నట్లు సమాచారం. కానీ దర్శకుడు అదనంగా మరో భారీ మొత్తాన్ని కోరడంతో నిర్మాతలు కాస్త వెనకడుగు వేసినట్లు టాక్ వినిపించింది. అయినా చరణ్, చిరంజీవి ఎంకరేజ్మెంట్ తో చెన్నైలో మొదటి షెడ్యూల్ ప్రారంభించారు. కేవలం 15 రోజుల షూటింగ్ కే దాదాపు రూ.8 కోట్లు ఖర్చవడం నిర్మాతలకు షాక్ ఇచ్చిందని అప్పట్ల చర్చ జరిగింది. అంతేకాదు షూటింగ్ అనంతరం వచ్చిన రష్ అవుట్ పుట్ ఆశించిన స్థాయిలో లేదని సమాచారం. చిరంజీవి కొన్ని మార్పులు సూచించినప్పటికీ, కథ, ట్రీట్మెంట్ విషయంలో అనుకున్న ఫలితం రాదనే అభిప్రాయం ఏర్పడిందట. మరోవైపు షూటింగ్ ఆలస్యం, హీరోయిన్ డేట్స్ సమస్యలు కూడా కలిసి రావడంతో చివరకు ఆ ప్రాజెక్ట్ ను పూర్తిగా నిలిపివేశారని వినికిడి. అయితే మెరుపు ఆగిపోవడం చరణ్ ను వ్యక్తిగతంగా నిరాశకు గురి చేసినట్లు ఆయన లేటెస్ట్ కామెంట్స్ తో అర్థమవుతోంది. స్పోర్ట్స్ జానర్ పై ఉన్న ఆసక్తి అప్పటినుంచే ఉన్నప్పటికీ, సరైన కథ కోసం ఎదురు చూశారు. ఇప్పుడు పెద్ది రూపంలో ఆ కల నిజమవుతుండటంతో అభిమానుల్లో కూడా భారీ అంచనాలు పెరిగాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో స్పోర్ట్స్ డ్రామాగా బుచ్చిబాబు ఆ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఏదేమైనా ఒకప్పుడు మధ్యలో ఆగిపోయిన మెరుపు జ్ఞాపకాలు ఇంకా వెంటాడుతున్నా.. ఇప్పుడు పెద్దితో చరణ్ కోరిక తీరనుందనే చెప్పాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559